# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

**A Literary Magazine from**
**The Telugu Fine Arts Society Inc.**

తెలుగు కళా సమితి వారి
సారస్వత ద్వైమాస పత్రిక





**Visit TFAS Home Page http://www.tfas.net** **April 2003 - May 2003**

PRSRT STD
US Postage PAID

Change Service Requested

# ABSON

# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి


మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*

1




1096/997

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
6 Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 20 సంచిక : 3

ఏప్రిల్ 2003 - మే 2003



**Board of Trustees 2002 &2003**

**President**
*Dr. Satyaveni Rao*
6 Lake Shore Drive
Parsippany, NJ 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
*Mr. Uppala Anantha Sudhakar*
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Chivukula Bhanu*
19 Prestick Way
Edison, NJ 08820
(732) 767-1955
secretary@tfas.net

**Treasurer**
*Ms. Kasinadhuni Radha*
6 David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**Youth & Community Affairs**
*Dr. Kovvali Gopalakrishna*
(908) 822-2324
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Dr. Kalasapudi Srinivasa Rao*
(516) 626-3032

*Mr.Lanka Srikant*
(908) 730-7127
info@tfas.net

**Advisor**
Mr. Dama Venkaiah
P:(718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1501 Pisaniello Court, South Plainfield, NJ 07080-2364
Phone: (908) 753-6589 Fax: (908) 753-6891 Email: kidambi1@aol.com
**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

ఏప్రిల్ నెలలో భారతం వెళ్ళడం తటస్థించింది. తెలుగు వాడకం మీద ఎన్నో చర్చలు జరుగుతున్నాయి. పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు అమెరికాలోని ప్రవాసాంధ్రులు తెలుగు నేర్చుకునేందుకు వీలుగా పాఠ్యప్రణాళికలను తయారుచేస్తున్నారు. ఇక్కడి ఉన్నత పాఠశాలలలోను, విశ్వవిద్యాలయాలతో సంప్రదింపులు జరిపి తెలుగు ఈ పాఠ్యక్రమం నేర్చుకుని ఉత్తీర్ణులయినవారికి పట్టాలను అందజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ప్రపంచ తెలుగు సమాఖ్య కూడా ఈ విషయంలో పలు ప్రణాళికలను చేపట్టుతూంది. ఇదంతా ఒక విధంగా మంచిదే. కానీ భవిష్యత్తులో అమెరికాలోనూ, ఆమాటకొస్తే మిగతా పురోగామి దేశాలలో నివసిస్తున్న తెలుగువారి పిల్లలకు, యువతకు తెలుగు అవసరమా వారికి ఈ భాష నేర్చుకొనుటకు ఉత్సాహం, ఉత్కంఠత ఉందా అనే అనుమానం వేస్తున్నది. ఎందుకంటే ఈ మధ్య మన పిల్లలు భాగస్తులను ఎంచుకుని వివాహం చేసుకుంటున్న వారిని గమనిస్తూంటే తెలుగు పిల్లలకు తమ సంస్కృతి పైన, తమ భాషపట్ల అభిమానం తగ్గుతుందనిపిమోననిపిస్తోంది. రాను రానూ అమెరికాలో భారతీయులలో కేవలం హిందీ, గుజరాతీ భాషలు తప్ప మిగతావన్నీ సమసిపోతాయనిపిస్తోంది. ఎందుకంటే గుజరాతీయుల సంఖ్య ఎక్కువగా వుండడం, వారు ఎన్ని సంవత్సరాలు ఏ దేశంలో నున్నా తమభాషను, తమ సంస్కృతిని మరువరు. పెద్దలు వాళ్ళను మరువనివ్వరు. హిందీ భారతభాష కాబట్టి మన పిల్లలు కూడా అదిగనుక నేర్చుకుంటే ఎవరితోనయినా సంప్రదించవచ్చుననే అభిప్రాయం వుంది. ఇదే మంచిదనే వాదించే వాళ్ళు, నమ్మేవాళ్ళు చాలామందే వున్నారు.. మరి తరతరాలుగా వన్నెకెక్కిన మన తెలుగు భాష - సంగీతభాష - ఎన్నో నుడికారాలతో, పలుకుబళ్ళతో, సామెతలతో కావ్యాలతో, పురాణాలతో, పద్యాలతో, గేయాలతో, పాటలతో, వ్యాఖ్యలతో, వ్యాసాలతో, నాటికలతో, నాటకములతో, ప్రహసనములతో, రూపకములతో, నృత్యములతో సుఖనవవిధానాలను, వ్యక్తిత్వవిలువలను, ప్రమాణాలను, సహకుటుంబ జీవనరీతులను రచించి, నిర్వచించి, నిర్ణయించి తెలుగువారికొక ప్రత్యేక ప్రతిపత్తిని, ఉత్కృష్ట సంస్కృతిని, అనన్యఖ్యాతిని సంపాదించినది మనతోనే అంతరించవలసిందేనా.!!!! మరి మీరేమంటారు?

ఇట్లు, మీ నేస్తం........ కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


| | |
|---|---|
| 1. మామాట ...... | 3 |
| 2. ఆధ్యక్షురాలి తొలిపలుకు....... | 5 |
| 3. స్వభాను...గేయం...వేమూరి వేంకట రామనాధం.... | 5 |
| 4. Income/Expense Accts. ........ | 7 |
| 5. రారా మెహెరూ..గేయం...మంత్రవాది శ్రీరామమూర్తి | 7 |
| 6. మహర్షి... కథ.. తులసి బాలకృష్ణ ... | 9,10,11 |
| 7. రాముడు - దయ్యం... శ్రీనివాస చక్రవర్తి.... | 13 |
| 8. శ్రీమద్రామాయణం... రాధిక శాస్త్రి ...... | 15, 16,17 |
| 9. ధరణి... నృత్యనాటిక... సాయిలక్ష్మి...... | 19,20,21 |
| 10. మెఱపులు... వేమూరి వేంకటరామనాధము.. | 22,23 |
| 11. భారతావని... గేయం... రమ్య.... | 23 |
| 12. నేస్తం...... కథ... గోగినేని మణి..... | 25,26,27 |
| 13. Matrimonials..... | 29 |
| 14. Application Form..... | 29 |
| 15.. కారు కతలు.. వ్యాసం... కృష్ణకిషోర్ ధారా..... | 30,31 |
| 16. Heart Disease..2.. ..Laxman Kanduri | 32,33 |



**Please patronize our Advertisers**


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## అధ్యక్షురాలి కలం నుండి..

పాఠకులకందరికీ శుభాకాంక్షలు. మన సమితి స్వభాను ఉగాది సంరంభాలు ఎంతో వేడుకగా, జయప్రదంగా జరుపుకుంది. ఆరోజున ఎన్నో ఇతర కార్యక్రమాలున్నా మూడు వందల మందికి పైగా మన కార్యక్రమమును తిలకించారు. ఎన్నో యువకుటుంబాలు రావడం ఉత్సాహం కలిగించింది. నాకేమో కొన్ని సంవత్సరాల్క్రితం తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘ కార్యకలాపాలలో పాల్గొనడం జ్ఞాపకం వచ్చింది. చాలామందితో కలిసి చర్చించినప్పుడు భవిష్యత్తులో రూపొందించవలసిన కార్యకలాపాలను గురించి ఉత్సాహం చూపించారు. వీరందరికీ నా కృతజ్ఞతలు. కార్యక్రమం కొన్ని అనూహ్య కారణాలవల్ల ఆలస్యంగా ప్రారంభమయినా ప్రజ్ఞావంతులైన కళాకారులు ఆ ఆలస్యం పరవాలేదనిపించారు. కళాంజలి, నృత్యాంజలి నృత్యపాఠశాల విద్యార్థులకు, చిరంజీవి పుష్యమి, రట్గర్స్ విశ్వవిద్యాలయ బృందం వారి కుమారి మాధవిలకు మా కృతజ్ఞతలు.

మరోసారి శ్రీ శాంతికుమార్ గారి ఎన్.ఆర్.ఐ నాటికి సభికుల హృదయాలను చూరగొన్నది. ఆ నాటిక ఇతివృత్తం అందరినీ ఆకర్షించింది. నటీనటులు వారి వారి పాత్రలలో నటించలేదు, జీవించారనిపించింది. ఇదే మన బ్రాడ్వే, వీరే మన ప్రముఖతారలు. డా. కే.వి.రావు, డా. జ్యోతిరావు దంపతులు మన సమితికి ఇటువంటి కార్యక్రమాలనేర్పాటు చేసినందులకు 500 డాలర్లు విరాళంగా ఇచ్చారు.

మరో నూతన ప్రయోగం, పాడుతా తీయగా. శ్రీ యుతులు, భీమరసెట్టి సత్యం, శ్రీ కాంత్, సుధాకర్ లు ఎంతో శ్రమపడి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. శ్రీమతి గొల్లపూడి గీత సుమధుర గాత్రం అందరినీ ఆకట్టుకొంది. అందరు కళాకారులు ప్రేక్షకులను మెప్పించారు. ఆహూతులు ' మొత్తం ఇలాంటి కార్యక్రమం రూపొందిస్తే బాగుంటుందంటున్నారు. మీ అభిప్రాయాలను కూడా తెలుపండి. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించినందుకు సత్యంగారికి నా మనఃపూర్వక అభినందనలను తెలుపుతున్నాను.

ఇటువంటి కార్యక్రమాలు సమర్థవంతులైన సంచాలకులు లేకుంటే రక్తి కట్టవు. ఈసారి శ్రీ ఓరుగంటి వేణు, శ్రీమతి పెనుమర్తి గిరిజ తమ వినూత్నపంథాలో మొత్తం కార్యక్రమాన్ని అపూరూపంగా నిర్వహించారు. వీరికి కూడా నా కృతజ్ఞతలు.

ప్రస్తుత న్యూయార్క్ తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘపు అధ్యక్షులు, ఒకప్పటి తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ సలాది మహేష్ ఈ రెండు సంఘములు కలిసి ఒక కార్యక్రమమును రూపొందిస్తే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమం గురించిన వార్తలను మన వెబ్సైట్‌లో చూడండి. నామట్టుకు నేను ఈ సూచన మంచిదనుకుని మన తెలుగు కళాసమితి తరఫున మహేష్ గారికి సంపూర్ణసహకారాలనందిస్తామని హామీ యిచ్చాను. చాలామంది సభ్యులు కూడా ఈ సూచన మంచిదని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమానికి ప్రాయోజితులు, ఉభయప్రదాతలు శ్రీ రామ్ గుప్త, న్యూయార్క్ లైఫ్ తరఫున శ్రీ అవినాశ్ ఆనంద్, డా. కే.వి.రావు, డా. జ్యోతిరావు దంపతులకు కృతజ్ఞతలు.

ఇబిసి రేడియో 1680 ఏ.ఎమ్ వారి శ్రీమతి ఐదా వాణి మన కార్యక్రమాన్ని ప్రకటన చేయడంలో ఎంతో సహాయాన్నందజేసారు. వీరికి కూడా నా కృతజ్ఞతలు.

ఆఖరున ఈ 2003 స్వభాను ఉగాది కార్యక్రమాన్ని ఉదాత్తంగా రూపొందించటానికి సహాయమొనరించిన వారందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ..... సత్యవేణి

## స్వభాను

క. తెలుగులు, కన్నడవాసులు
కలిసి మహారాష్ట్రజనని కాయముతో, నీ
కల[1] పరిమళమలరింతురు
విలాస వైవిధ్య వివృత వృంతము వరుసన్.

క. నీ రాక కెదురుచూచుచు
సారమతిన్ పరిణతి ప్రసారో[2]త్సుకతన్
కూరిచిన గీత మధుర
క్షీర రుచిన్ తానమాడ జేరితిమమ్మా.

క. ప్రభవాదుల ప్రభుతులలో
స్వభాను సామ్రాజ్యలక్ష్మి, చనుదెంచితె, దు
దుభి మ్రోయించుచు కల్మష
గభీరగోళమ్ము లదరగనే భూస్థలిన్.

క. ఒక్కొక్క చైత్రపాడ్యమి
ప్రక్కకొరగు కొలది పేదవాడు క్రమముగా
డొక్కలు సొట్టలు పోవుచు
చెక్కిలి గుంటలను పడుచు చీకుట కనవా?

క. ఆ దౌర్భాగ్య సముద్రము
నీదగలుగు శక్తినిచ్చుటే కాదమ్మా:
ఆ దారిద్ర్యాఘాతమె
చేదకమరు మెరకజీడు జేయంగదవే.

క. వచ్చుచు పోవుచునుండెడి
రచ్చలు గద యీ యుగాదులన్నియు, నయినన్
విచ్చిన వసంత కుసుమ
స్వచ్ఛ నవీన ప్రవృత్తి[6] ప్రతి చైత్రమ్మున్.

క. ఈ భాను విశ్వమందున
శోభాసంయోగభోగ[7] సూచక కాల
ప్రాభవరేఖ, స్వభానూ,
మా భావికి నాఱు[8]పోయుమా శ్రీ ప్రగతుల్.

- వేమూరి వేంకట రామనాథము
**Piscataway, NJ**

1. కల - అవ్యక్తమధురము, 2. ప్రసార - వ్యాపకము
6. ప్రవృత్తి - ప్రవేశము, 7. సంయోగ - కూడిక,
భోగ - సుఖము, ప్రాభవ - దొరతనము,
8. నాఱు - విత్తులు పోసి మొలచిన మొలకలు,

# South Indian Specialties

*(Your One-Stop Specialty Store)*

*1655-260 Oak Tree Road (Shop Rite Complex), Edison, NJ 08820*

Phone: (732) 205-0261/0262, Website: www.sisshoping.com

Tue - Fri, 12 noon - 9 pm, Sat - Sun 11 am - 9 pm , Monday Closed

Snacks, Savories, Sweets, Religious Items, Gift Items, Classical Dance Jewelry, Traditional Clothing (Dhothis, Sarees & Pattu Pavadai). Speciality Cooking Aids, Madras Coffee, Festival Packages, Banana Leaves, Books & Magazines (Tamil, Telugu, Kannada, Malayalam), Spices, Condiments & Carnatic Music Accessories etc.

తెలుగువారికి అపురూపమైన, పూతరేకులు, కజ్జికాయలు, బొబ్బట్లు, అత్రిసాలు, నువ్వు, శనగ, కంది, కొబ్బరి, కరివేపాకు, నల్లకారా, పప్పుల, చట్నీ పొళ్లు, గోంగూర, మిరపపండు పచ్చళ్ళు, రుబ్బిన ఇడ్లీపిండి, జి.పుల్లారెడ్డి మిఠాయిలు ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన మీకు ప్రీతిపాత్రమైన, అవసరమైన వస్తువులతో అలరారు న్యూజెర్సీలో మొట్టమొదటి దక్షిణ భారత అంగడి.

*Come and experience the splendor of South India*



# GRAND OPENING

Camcorder | Watches | Toys

Cell-Phone | Perfumes | Sumeet

DVD-VCR | Microwave | Ultra

**220-VOLT APPLIANCES**

CORAL · PEARL · JADE · GARNET

**COSMETICS • ROTI-MAKER • WATCH-BATTERY • PHONE-CARDS**

## OAK TREE APPLIANCES

1655-250, Shop Rite Plaza, Oak Tree Road, Edison 08820

**Tel. : 732-767-9111/9116**

# *Income/Expense accounts*

## Deepavali - Nov. 10, 2002

**Expenses**

| | | |
|---|---|---|
| School rent: | ---- | 1701.00 |
| Flyer Printing & mailing: | ---- | 287.00 |
| Catering Udupi | ---- | 1750.00 |
| Other food items: | ---- | 9.00 |
| Paper products: | ---- | 73.00 |
| Audio: | ---- | 400.00 |
| Plaques | ----- | 91.00 |
| Misc. | ---- | 90.00 |
| **Total Expenses:** | **----** | **$4401.00** |

**Donations:**

| | | |
|---|---|---|
| NewYork life: | --- | 101.00 |
| Sai Corals: | --- | 101.00 |
| Pratham: | ---- | 100.00 |
| Another donation: | ---- | 50.00 |
| Sponsor: Dr. Kondamudi. Srinivasa Rao | | 4000.00 |
| **Total Donations:** | | **$4352.00** |

| | | |
|---|---|---|
| Collections: | Checks: | 1412.00 |
| | Cash: | 1692.00 |
| Total Colletions at Registration Desk: | | $3104.00 |
| One life & one annual membership: | | - 170.00 |
| **TotalCollections at Registration Desk** | | **$2934.00** |

| | |
|---|---|
| **Total Income Donations + Collections:** | **$7286.00** |
| **Total expenses:** | **-4401.00** |
| **Net Savings:** | **$2885.00** |

We thank all the volunteers who made this program possible. Our special thanks to Dr. Kondamudi Srinivasa Rao for his support and generosity. .....TFAS Executive.Committee.

## Trimurthy Day(March 15, 2003)

**Expenses**

| | | |
|---|---|---|
| Printing Flyers: | ---- | 142.00 |
| Mailing: | ---- | 290.00 |
| Printing certificates & enlargements: | | 125.00 |
| Paper products: | --- | 81.50 |
| Food items (chips, soda etc.): | --- | 63.00 |
| Trophies: | ---- | 114.50 |
| Video & Audio tapes: | ---- | 32.00 |
| Flowers: | ---- | 10:00 |
| Miscellaneous: | ---- | 25:00 |
| **Total Expenses:** | **---** | **883.00** |
| **Total donations:** | **----** | **1603.00** |
| **Total savings:** | | **$720.00** |
| Proceeds to the temple : (50% to Temple and 50% to TFAS) | | $360.00 |
| Balance that temple owes to TFAS from Trimurthy Day (March 2002) : | | $ 218.00 |
| **Final balance paid to the temple:** | | **$142.00** |

Our sincere thanks to Dr. T.V. Krishna and Smt. Prabha Raghunath for coordinating such a wonderful program. And we thank all the volunteers and participants who made this event a grand success.

## Ugadi - April 5, 2003 at East Brunswick High School

**Expenses**

| | | |
|---|---|---|
| School Auditorium & Cafeteria rental | ------ | 2204.00 |
| Food: | ------- | 1940.00 |
| Audio: | ------- | 400.00 |
| Flyer Printing & Mailing: | -------- | 250.00 |
| Paper Products: | -------- | 59.00 |
| Misc: | -------- | 50.00 |
| Radio Ad (Donated by Bhanu Chivukula & Dr. Satyaveni Rao) | ------- | 500.00 |
| **Total Expenses** | **-------** | **$5403.00** |

**Income:**

| | | |
|---|---|---|
| Donations: | ------- | $2650.00 |
| Collections at the registration desk | --- | $3824.00 |
| **Total Income:** | **------** | **$6474.00** |
| **Net Gain:** | **------** | **$1071.00** |

Membership enrollment: Two life members and eight annual members.
(Total income shown above includes membership dues)

We would like to thank our generous donors Mr.Ram Gupta and Mrs. Aruna Gupta, Dr.K.V.Rao and Mrs. Jyothi Rao, Mr.Avinash Anand, Mr.Damodara Rao Gedela , Dr.Satyaveni Rao, Mr. Bhanu & Mrs. Suryakala Chivukula for making this program possible with their financial support. And our special thanks to all our volunteers for standing by us from the beginning to the end and making this program a success. TFAS Executive Committee

---

## రారా మెహెరూ రారా

రారా మెహెరూ రారా
సుందర సుందర రారా ||రారా||

నీ సోయగమూ సైగల గనగా
వేల కనులే చాలవులే, నీ
హాసం, హాస్యం కన నా కనులు
కాయలు కాచెనురా....... ||రారా||

నీ శుభకరమే శుభకరం
నీ మృదుచరణమె శరణము
శరణు శరణని నీ చరణముపై
శిరసే సుమముగ నుంచెదరా... ||రారా||

నిను చూడనిదే నిలువలేక
నిముషమె యుగముగ మారె
నీ ప్రేమవీక్షణే నాకు రక్షణ
నిరతము నన్నేలరా...... ||రారా||

- మంత్రవాది శ్రీ రామమూర్తి
**Edsion, NJ**

*Bringing you taste of Hyderabad…*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

**Biryanis * Kebaabs**
**Kheema * Naan aur Rotiyan**
**Baghara Baingan * Mirchi-ka-Salan**
**Double-ka-Meetha * Khubani-ka-Meetha**
**And much more..............**

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

---

**691 Route1South & Wooding Avenue, Edison NJ 08817**
**Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com**
**(Former Madras Gardens/Mothi Mahal location)**

---

**Introducing Lunch Buffet for only $8.95**
**Monday, Wednesday, Thursday and Friday from 12 Noon onwards**
**Includes Rice with: Two Vegetable Curries, Daal or Sambar,**
**Tandoori Chicken/Chicken/Lamb Curry, Papad, Salad and Dessert**
**with Naans served fresh at the table.**

*Bringing you Home Food……*

# Dakshin Café

A South Indian Tiffin Home

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
**Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction**
**OPEN ALL SEVEN DAYS**

---

**691 Route1South & Wooding Avenue, Edison NJ 08817**
**Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com**

---

*(Former Madras Gardens location)*

కథానిక

# మహర్షి-మనిషి

తులసి బాలకృష్ణ

ఉన్నట్టుండి అసహనంగా కదుల్తూ మూలుగుతున్న కొడుకుని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది పద్మావతమ్మకి. కాలికి అనేక పొరలు చుట్టి కట్టిన కట్టులోంచి రక్తం కొద్ది కొద్దిగా వూరుతూనే వుంది. ప్రక్కనున్న సీతాపతిరావు వైపు తిరిగి, పూడుకుపోతున్న గొంతుతో "అన్నయ్యగారూ" అంది బేలగా

"మరేం ఫర్వాలేదండీ-అంతా నయమైపోతుంది" అన్నాడాయన యింకేమనేడానికీ తోచక

"ఆయనింకా రాలేదు" అంది పద్మావతమ్మ, అధైర్యంగా

"వస్తారమ్మా. రెండుసార్లు ఫోను చేశాను. ఆఫీసులో లేరు. ఏదో పని మీద బయటకు వెళ్లారట. విషయం చెప్పి ఆయన గారానే పంపించమన్నాను"

పద్మావతమ్మకి ధైర్యం చిక్కలేదు. సెడెటివ్స్ మీద మత్తుగా పడుండి, మధ్య మధ్య మూలుగుతున్న కొడుకుని, - ఎర్ర కలువల్లాంటి కళ్ళతో చూస్తూ దుఃఖాన్ని ఆపుకోవడానికి విఫలయత్నం చేస్తోంది. కొడుకు డ్రైవ్ చేస్తుంటే తను ప్రక్కన కూర్చుని వెళ్తుండగా అరగంట క్రితం జరిగిన యాక్సిడెంట్ పదే పదే కళ్ళ ముందు మెదుల్తోంది గాని- జరిగింది కలా నిజమా-కల అయితే ఎంత బాగుండునో అనిపిస్తోంది మనసుకి.

-తలుపు తెరుచుకుంది.

నర్సు-

"అరగంటలో ఆపరేషన్ చేయాలంటున్నారు డాక్టరు గారు- బి పాజిటివ్ రక్తం తెప్పించండి-ఇదుగో చీటీ-అర్జెంటు"- వెళ్లిపోయింది.

పద్మావతమ్మ ఆశక్తురాలిలా చూసింది సీతాపతిరావు వైపు

"మీరేం కంగారు పడకండి-మేం చూసుకుంటాం-" అంటూ చీటీ అందుకుని "రా అమ్మాయి" అంటూ కుర్చీలో వెనక్కి వాలిపోయి వెక్కుతూ వున్న కూతురి చేయి పట్టుకుని, బయటకు నడిచాడు ఆయన.

రిసెప్షన్ కౌంటరు దగ్గరకు నడిచారిద్దరూ

"పావుగంట క్రితం ఎమ్మెల్యే గారిని ఎవరో మర్డర్ చేసార్ట. ఊళ్ళో అంతా గొడవలుగా వుంది. బజార్లన్నీ మూసుకున్నారు. ఓల్డ్‌సిటీలో ఒక్క చోట రక్తం దొరుకుతుంది గాని, ఇప్పుడక్కడకు వెళ్లడం రిస్కుతో కూడుకున్న పని. అందుకనే మా మనిషిని పంపించే వీలులేక మీకు చెప్తాం. ఎలాగయినా మీరు ఏర్పాటు చేయండి మరి-ఇదుగో అడ్రస్సు-అర్జంటు అంటున్నారు డాక్టర్‌గారు"

అన్నాడు కౌంటర్ మనిషి.

సీతాపతిరావు బొమ్మయిపోయాడు. కూతురు ఆయన చేతిని పట్టుకుని, ప్రక్కకు లాక్కెళ్లి అంది "మరేం ఫర్వాలేదు నాన్నా-నా బ్లడ్ గ్రూపు అదే -నేనిస్తాను"

గబుక్కున ఆమె నోరు నొక్కి అన్నాడాయన "హుష్-ఏం మాట్లాడకు"

"అదేవిటి నాన్నా-కాబోయే భర్తకు రక్తదానం చేయడం..."

"హుష్షా-ఏం మాట్లాడొద్దన్నానా! కాబోయే భర్తని ఇప్పుడెవ్వరి దగ్గరా అనకు. కాలు పూర్తిగా బాగుపడనీ చూద్దాం"

తెల్లబోయింది ఆమె.

"అదంతే"

"సరే నాన్నా"

రూములోకి వచ్చారిద్దరూ

ఆశగా చూసింది పద్మావతమ్మ

"ప్రయత్నిస్తున్నామమ్మా-కంగారు పడకండి. ఎమ్మెల్యేని మర్డర్ చేసార్ట-దాంతో బజార్లన్నీ మూసుకున్నార్ట- ఊ.. పోనీ మేం యిద్దామంటే మా గ్రూపులు వేరు..."

బేలయిపోయింది పద్మావతమ్మ-దుఃఖం అదుపు తప్పిపోయింది-"దేవుడా-ఏం దారి? రోగిష్టిమునిని- నా రక్తం పనికిరాదు. ఆయన కూడా లేరు" స్పృహ తప్పే పరిస్థితిలోకి జారిపోతోంది ఆవిడ.

-తలుపు నెమ్మదిగా తెరచుకుంది.

ముగ్గురూ అటు చూసారు-ఒక అపరిచిత వ్యక్తి. తెల్లని సన్నని పొట్టి విగ్రహం. మున్నగా ప్రక్కలకు దువ్విన జుట్టు, సోడా బుడ్డి కళ్లద్దాలు, భుజానికి వ్రేళ్లాడుతున్న సంచీ, ముతక నేత బట్టలు, హవాయి చెప్పలూ...

"నా పేరు కిరీటి-ఆ అబ్బాయికి బి పాజిటివ్ రక్తం అర్జంటుగా కావాలని తెలిసింది. నాది ఆ గ్రూపే-నేను ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను"

పద్మావతమ్మకి ఆనందంతో గుండె పొంగింది. గభాలున లేచి వెళ్లి అతన్ని కౌగలించుకుంది ఆవిడ. కన్నీటితో అతని గుండెల్ని తడిపేస్తూ, "నాయిన్నాయినా-దేవుళ్లా వచ్చావు. నీ అమ్మక'డుపు చల్లగా-చచ్చి నీ కడుపున పుడతాను" అంటూ చేతులు జోడించేసింది.

◐ ◐ ◐

పరుగులాంటి నడకతో ఆపరేషన్ థియేటర్‌ని చేరుకున్న భీమశంకరం-రివ్వున వచ్చి గుండెల్ని చుట్టేసుకున్న భార్యతో, ఆందోళనగా "ఎలా వున్నాడు బాబూ?" అన్నాడు.


"ఆపరేషన్ చేస్తున్నారు బావగారూ—మరేం ఫర్వా లేదని లోపల్నుంచి కబురొచ్చింది" అన్నాడు సీతాపతిరావు ధైర్యాన్ని కలిగిస్తూ

హాయిగా నిట్టూర్చాడు భీమశంకరం.

భర్త చేయి పట్టుకుని, గబ గబా రూములోకి తీసుకొచ్చి అక్కడ బల్ల మీద పడుకుని వున్న కిరీటిని చూపిస్తూ "బి పాజిటివ్ రక్తం కావాలన్నారు. దొరికే మార్గం లేకపోయింది. ఇదుగో ఈ అబ్బాయి దేవుళ్లా వచ్చి, రక్తదానం చేసాడు పుణ్యాత్ముడు" అంది పద్మావతమ్మ.

కిరీటి నీరసంగా లేచి కూర్చుని చేతులు జోడించాడు వినయంగా

అతని భుజం తడ్తూ "వెరీ గుడ్—నీ రుణం




వుంచుకోం అబ్బాయ్. నాదీ బి పాజిటివ్ గ్రూప్ రక్తమే. సమయానికి నేనుంటే నీ అవసరం వచ్చేదికాదు—పాపం నిన్ను యిబ్బంది పెట్టాం" అని భార్యవైపు తిరిగి "ఇతనికేమయినా యిచ్చారా?" అన్నాడు.

"ఇప్పుడే ఓ గ్లాసు పళ్ల రసం యిచ్చారు"

"అది కాదు—డబ్బు ఏమయినా...." అంటూ పర్సు తీసాడు.

"వద్దండీ—నేను డబ్బు కోసం రక్తం యివ్వలేదండీ. నా చిన్నప్పుడు సమయానికి రక్తం దొరక్క మా అమ్మ చచ్చిపోయింది. అప్పుడే మా అమ్మ

లాగి కావాలా? అని రాధాకృష్ణని అడిగి వద్దనగానే ఆవీ తనే తాగి వీధి తలుపు వేసి వచ్చారు.

"ఈ ఇల్లు నాఒక్క దానిదేనా? నాకే పట్టిందా? ఇల్లంతా అసహ్యంగా ఉంచి ఆయన్ని అంత ఆనందంగా ఎలా లోపలికి తెచ్చారు? ఏమిటండీ ఇది?"

"అదంతా నా డ్యూటీ కాదు. అయినా వాడేం అనుకోడు" అని కూల్‌గా సమాధానం వచ్చింది.

టీ కప్పులున్న ట్రే అందించాను. "ఇదేమిటి? అతను కాఫీ గానీ...."

"గాడిద గుడ్డేంకాదూ! మనింటికొస్తే మనం ఇచ్చిందే తాగాలి. ఆ గుర్రం మొహానికి కాఫీ కూడానా?

నా వేళాకోళానికి ఇంకో సారయితే ఏమయ్యేదో గాని ఈ సారి ఆ ఛాన్స్‌లేక టీ కప్పుల్లో తుపాను రాకుండా బైటపడ్డారు.

స్టాగట్టుమీద పెట్టిన స్కూలు యూనిఫారాలని, టిఫెన్ బాక్సుల్నీ దొడ్లో పారేసి, పిల్లన్ని స్నానానికి బాత్ రూమ్‌లోకి తరిమి, పిల్లాడ్ని బైట కుళాయి కింద కూలేసి కుక్కర్ పెట్టే ప్రయత్నంలో వుండగా.

"తలుపేసుకో..." అన్న ఆయన గొంతు విని స్థిమితపడి "ఎప్పుడొస్తారు? ఎక్కడికి? పెందరాళే రండి" లాంటివి చెప్పి మన స్థిమితం కోల్పోవడం ఇష్టంలేక వెళ్లగానే తలుపు ధడాలున బిగించి పన్లో పడ్డాను. ఆ ప్రశ్నలకి రొటీన్ జవాబులు " నాఇష్టం వచ్చినప్పుడు, ఏట్లోకి, చూద్దాం. వస్తే వస్తా, లేకపోతే లేదు...."అని నాకు ముందే తెలుసు.

పిల్లలవని, నావని , భోజనాలు అన్నీ అయ్యాయి. పిల్లలు నిద్రపోయారు. తెల్లారి అయిదింటికి లేచినా నేనింకా నడుం వాల్చే అవకాశం లేకుండా ఆయన వచ్చేదాకా చూడాలి. కట్టిన దారం కట్లు వదులై కాగితం విడివడి నోరు తెరుచుకుని చూస్తున్న పూల పొట్లాన్ని చేతిలోకి తీసుకున్నాను. విప్పగానే పువ్వులన్నీ పొట్లులు విచ్చుకుని తెల్లగా నవ్వుతున్నాయి.'మనసున మల్లెలమాలలూగగా' కాలెండర్ కున్న సూది తీసి పూల్ని గుచ్చుతుంటే "ఊలు దారాలతో గొంతుకురి బిగించి, గుండెలో మంచి

"లతా మనిద్దరం విజయవాడకు లేచిపోదామా?"

"వద్దు సురేష్ ఆ వూరు నాకు అచ్చిరాలేదు. ఇలాగే మూడు సార్లు వెళ్లి వెనక్కి తిరిగి వచ్చేసా!" ఏదో పరధ్యానంలో ఉండి చెప్పింది లత.

— గుగ్గిలం శ్రీహరి

సూదులు గ్రుచ్చి కూర్చి ముదుచు కొందురు...దయలేని వారు మీ బోటివారు...." అన్నట్లయి క్షమాపణవేడి వాటిని. అల్లాగే వదిలేస్తే అశ్రద్ధచేసావని బాధ పడతారని గబగబా కొన్ని పూలు మాలగా గుచ్చి జడలో పెట్టుకుని, మిగతావి దేవుడి మందిరంలో పోశాను.

ఆయన రానే వచ్చారు. భోజనం చేయనే చేశారు. టీవీ ముందు స్థిరపడనే పడ్డారు. ఎక్కడికెళ్లారో! బైట విశేషాలేమిటో! చెప్పనే లేదు. ఆవేశకావేశాలు అంతరంగంలోనే అణిచి "ఏమిటి విశేషాలు? మీ రాధాకృష్ణ అంత అర్జంట్‌గా తీసుకెళ్లారు? " అనడిగాను వద్దనుకుంటూనే!

"ఆ, ఏంలేదు...."అని జవాబు టీవీ స్క్రీన్ మీంచి దృష్టి మరల్చకుండా. ఎందుకో! "ఓ పతి పిశాచమా! కావరాదు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని. తీగెలను తెంపి అగ్నిలో దింపినావు. నాజీవితం కోటిరత్నాలవీణ!...." అని గట్టిగా అరవాలనిపించింది. అయినా మౌనంగా పడకగదిలో పరుపుపై వాలాను.

"ఇంతేనా జీవితం! పగలు వెంటరాత్రి! రాత్రి వెంట పగలు! ఇంతమంది కవులను చదువుకుని, సంస్కృతీ, సంప్రదాయప్పారస్యాన్ని భావాల్లో పొదువుకుని, చక్కగా ఉద్యోగం చేస్తూ ఎంచక్కగా వుండే ఆడ పిల్లల జీవితంతో బ్రహ్మరాక్షసుల లాంటి భర్తల చేతుల్లో..."ఆలోచన పదునెక్కుతోంది!

"చిరకాలం జరిగిన మోసం!
బలవంతుల దౌర్జన్యాలు!...
దుష్టభర్తల పన్నాగాలూ...ఇంకానా! ఇకపై చెల్లవు..."మనసు పరిష్లవిస్తోంది!

వారాలు, నెలలు, సంవత్సరాలు....కాలగమనంలో కరిగిపోతున్నాయి...!కాలగతిలో ఈవేళ బతుకు ఉనికి... స్వప్నాలస్థిరత్వం...ఓ పెద్ద ప్రశ్నార్థకం!

తన తోటి మనిషి, భార్య యంత్రంలా కష్టపడుతుంటే....తనకి నిబ్బరమైన జీవితాన్ని అందిస్తుంటే... ఆమెకేంకావాలో అవన్నీ ఇవ్వలేకపోయినా చల్లని పలకరింపుతో, చిన్న గుర్తింపుతో మానసోల్లాసం కలిగించలేడా?

భర్తకి క్రమశిక్షణ వుంటే భార్య సుఖపడుతుందా? భార్యకి మాత్రమే డిసిప్లిన్ ఆఫ్ లైఫ్ వుంటే ఆమెకి శాపమా!

భార్యమీద సర్వహక్కులు తనవి అనుకున్నప్పుడు ఆమె మనసు తనది కాదా! ఏమీ పట్టని ఇంత నిశ్చింత ఎలా సాధ్యం!

బతుకు 'వ్యక్తిగతానికి' సమాధికట్టి సమాజం కోసం వూపిరి పీలుస్తుందా? భర్త ఫ్రిజ్, టీవీ, విసీఆర్, ఫ్లాట్, కారుల్లా ఒక స్టేటస్ సింబలా? టీవీ వుందా? ఫ్రిజ్ వుందా? జాబితాలో మొగుడున్నాడా? అన్నది కూడా చేర్చాలా? వాటివల్ల ఎంతో కొంత ఉపయోగం ఉంది. మరి మనిషి!


మనసునీ మనసే అనువయించుకోవాల్సిన ఆగత్యం అనివార్యమా?


జీవితాన్ని చక్కదిద్దే వ్యక్తులతో సహవాసం, సహజీవనం కోరవడ్డం దురదృష్టమా?...అసలు అందర్లా నేనెందుకుండలేకపోతున్నాను? లేక ఆ అందరూ కూడా నాలాంటి వాళ్లేనా! పైకి సుఖాల అంచుల మీద విహరించే కలల బేహారిలా వుండే స్త్రీ వెనుక ఇంతటి అలజడి, అంతర్య ఘర్షణ పరస్పర విరుద్ధాలు కాదా?

ఆతనిలా ఇతరుల్లా బండబారిపోకుండా...యాంత్రికతను ప్రేమించకుండా...నాలోని సున్నితత్వాన్ని, సున్నితంగా ఆలోచించే తత్వాన్ని నిలుపుకోగలగడమే గొప్పతనము!...."మెల్లిగా మనసు తేలికవుతోంది! తడి ఆరని కన్నుల ముందు స్పష్టమైన భావచిత్రం!

"మాట్లాడని మల్లెమొగ్గ మాదిరిగా పడచిరా!
నిశ్శబ్దం ఎరుగనట్టి నిర్ఝరమలె గడచిపో!...
మూగిపుస్తకాలలోని రాగాలను పాడుకో!
గాలికోన కదలాడే ఆలోచన వాడుకో....
పవలించుము నీతోనే నెవరిని బాధించబోకు!
విచ్చిన ఎదకంటి చూపు విశాలమై క్రమ్మనీ...."

మహాకవి మాటలు హాయిగా, తీయగా మనసుకి ఇంపై పెదవులు నవ్వుతో విచ్చుకున్నాయి. కనురెప్పలు మెత్తగా కమ్ముని జోలపాడాయి!




A passion is forever
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com
GIA
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fanta

# రాముడు-దయ్యం




పూర్వం రంగాపురంలో కాంతయ్య అనే రైతు ఉండేవాడు. అతనికి ముగ్గురు కొడుకులు. పెద్ద కొడుకులు ఇద్దరి పేర్లు రాజయ్య, రంగయ్య. చిన్న వాడి పేరు రాముడు. ఒకసారి కాంతయ్యకు వింత వ్యాధి సోకింది. ఎన్ని మందులు వాడినా ఆ వ్యాధి తగ్గలేదు. కాంతయ్య పెద్ద కొడుకులిద్దర్నీ పిలిచి "ఒరే! రాజయ్యా, రంగయ్యా! నేనుచనిపోయే క్షణం ఆసన్నమైందిరా. రాముడ్ని జాగ్రత్తగా చూసుకోండిరా. వాడు మీ కన్నా చిన్నవాడు. లోకజ్ఞానం వాడికి బొత్తిగా తెలియదు . ఆస్తి మీ ముగ్గురికీ సమానంగా వ్రాసాను రా" అంటూ వీలునామా పెద్ద కొడుకులిద్దరికీ ఇచ్చి కన్ను మూశాడు. తండ్రి అంత్య క్రియలు జరిగిన తరువాత రాజయ్య, రంగయ్యలు ఒక దుర్మార్గపు ఆలోచన చేశారు. "ఒరే! నాన్న మన ముగ్గురికీ సమంగా ఆస్తి వ్రాశానని చెప్పాడు కదరా! మనిద్దరం పెద్దవాళ్ళం కాబట్టి ఆస్తి మనిద్దరికీ చెరి సగం రావాలిరా! రాముడికి ఆస్తి ఎందుకు! వాడింకా చిన్నవాడు. కాబట్టి ఆస్తి మనిద్దరం చెరిసగం పంచేసుకుందాం" అన్నాడు రంగయ్య. రాజయ్య సరేనన్నాడు. వాళ్ళిద్దరూ తంటాలు పడి ఎలాగైతేనేం వీలునామా తమకనుగుణంగా మార్చేసుకున్నారు. పాపం రాముడికి ఈ సంగతేమీ తెలియదు. రాముణ్ణి రాజయ్య, రంగయ్య పిలిచి "ఒరే తమ్ముడూ! నాన్న చెప్పిన ప్రకారం ఆస్తి మన ముగ్గురికీ వాటాలు వేశాం. నీ వంతుగ్గా ఇవిగో ఈ పది బంగారువాణాలు, ఈ రొట్టెల మూట. ఇంక నువ్వు నీ దారిన వెళ్ళవచ్చు" అంటూ రాముణ్ణి బయటకు గెంటేశారు. వాడు పిల్లాడు. ఏం చేయగలడు పాపం! రొట్టెల మూట, బంగారు నాణాలు తీసుకుని ఏడుస్తూ పొరుగూరుకి వెళ్ళామనుకుంటూ బయలుదేరాడు. రంగాపురానికీ, పొరుగూరికీ మధ్యన అడవి వుంది. రాముడు అడవి మధ్యకు వచ్చేసరికి చీకటి పడింది. వాడు భయపడుతూ ఒక మర్రి చెట్టు క్రింద కొంచెం శుభ్రం చేసుకుని పడుకున్నాడు. వాడలా నిద్రపోయాడో లేదో "ఏయ్ పిల్లోడా! ఎవరున్వ్ నా చెట్టు క్రిందకి వచ్చి పడుకున్నావ్. ఎంత ధైర్యం నీకు" అని భీకరంగా విన్పించేసరికి రాముడు ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. ఎదురుగా మర్రి ఊడకు వేళ్ళాడుతున్న దయ్యాన్ని చూసి ఏడవసాగాడు. "ష్! ఏడవకు అంత భయమున్న వాడివి నా చెట్టు క్రిందికి వచ్చి ఎందుకు పడుకున్నావ్?" అని అడిగింది ఆ దయ్యం వాడి పక్కకు వచ్చి కూర్చుంటూ.

"నన్ను మాత్రం ఏం చేయకు కావాలంటే నీకు నా రొట్టెల మూట ఇచ్చేస్తాను" అన్నాడు రాముడు కాస్త ధైర్యం తెచ్చుకుంటూ. "ఎంత మంచి మాట చెప్పావు. ఏవీ రొట్టెలు ఇటివ్వు" అంది లొట్టలు వేస్తూ దెయ్యం. రాముడు రొట్టెల మూట దెయ్యానికిచ్చాడు. "ఆహా! ఏం రొట్టెలు. అద్భుతమైన రొట్టెలు. ఏం రుచి! ఏం రుచి!" అంటూ రొట్టెలను తినసాగింది దెయ్యం.

"అబ్బాయ్! నీ పేరేమిటి? అసలు ఎందుకు ఈ అడవిలోకి వచ్చావో చెప్పు" అనడిగింది దెయ్యం. "నా పేరు రాముడు. మా అన్నలు నన్ను మోసం చేశారు" అంటూ తనకు జరిగిన అన్యాయం గురించి దెయ్యంతో చెప్పాడు రాముడు. దెయ్యం రాముడి మీద జాలిపడి "రాముడూ! నేను నిన్నేమీ చెయ్యన్లే. భయపడకు. నీ అన్నలు నిన్ను దారుణంగా మోసం చేశారు. వాళ్ళకు ఎలా బుద్ధి చెప్పాలో నాకు బాగా తెలుసు" అంటూ దయ్యం గాలిలో రెండుసార్లు చేతులు ఆడించి ఒక కొమ్ము బూరను రాముడికి ఇచ్చింది. "రాముడూ నీకు ఏదైనా అవసరం కలిగితే ఈ కొమ్ము బూర ఊదు. వెంటనే నేను వస్తాను" అంటూ అదృశ్యమైపోయిందా దయ్యం. రాముడు మిగిలిన రొట్టెలను తను తిని తన ఊరికి తిరిగి బయల్దేరాడు. తన ఊరు వచ్చింతర్వాత ఒక చోట నిలబడి కొమ్ము బూర ఊదాడు. వెంటనే రాముడి ముందు దయ్యం ప్రత్యక్షమైంది. "ఏం కావాలి రాముడూ" అనడిగింది దయ్యం.

"నా దగ్గరున్న బంగారు నాణాలతో పాడి ఆవులు కొనడానికి పక్క ఊరికి వెళ్తున్నాను. కాస్త నాకు తోడుగా రావా" అనడిగాడు రాముడు. దయ్యం సరే నంటూ మనిషి రూపు దాల్చింది. రాముడు, దయ్యం పక్క ఊరెళ్ళి ఆవుల్ని కొనుక్కొచ్చారు. "రాముడూ! నేనిక వెళ్తానంటూ" దయ్యం మాయమై పోయింది. రాముడు ఆవుల్ని తీసుకొని కొండ మీదికి తోలుకెళ్ళి బాగా మేపుతూ ఆవు పాలను సిటికి వాటిని అమ్మసాగాడు. ఆ వచ్చిన డబ్బుల్ని పొదుపు చేసి కొంతకాలం గడిచేసరికి అన్ని సౌకర్యాలు సమకూర్చుకున్నాడు. రాముడి అభివృద్ధి గురించి ఆ నోటా, ఈనోటా విన్న రాముడి అన్నలు రంగయ్య, రాజయ్యలు జున్ను తయారు చేసి, దానిలో మత్తుమందు కలిపి, దానిని తీసుకుని రాముడింటికి వచ్చారు. అన్నలను చూసిన రాముడు ఎంతో పొంగిపోయాడు. వాళ్ళిద్దర్నీ సాదరంగా ఆహ్వానించాడు. "రాముడూ! మమ్మల్ని క్షమించరా! మనం మళ్ళీ కల్సిన గుర్తుగా ఈ జున్ను తినరా" అంటూ జున్ను రాముడికి ప్రేమగా తిన్పించారు. అన్నల మోసం తెలియని రాముడు జున్ను తిని మత్తుగా పడిపోయాడు. రాజయ్య, రంగయ్యా ఇల్లంతా వెదికి కొమ్ము బూరను దొంగిలించుకెళ్ళారు. "ఒరే! రాముడి కిటుకు ఇదేరా. ఇది లేకపోతే వాడికంత ఆస్తి ఎక్కడిదిరా! ఇది మంత్రం బూరరా. ఈ దెబ్బతో మన పని తంతే బూరెల గంపలో పడ్డట్టయిందిరా" అనుకుంటూ బూరను బుగ్గలు వాచేటట్లు ఊది ఊది "మా ఇంటి నిండా బంగారం నిండిపోవాలి" అన్నారు. వాళ్ళలా బూరను ఊది ఊది విసుగెత్తి బూరను నేలకేసి బాదారు. బూర పెద్ద శబ్దంతో రెండు ముక్కలైంది. వెంటనే దయ్యం భీకరంగా అరుస్తూ రాజయ్య, రంగయ్యల మీద కురికి ఇద్దర్నీ మింగి వేసింది. పాపం, అక్కడ రాముడికి మెలకువ వచ్చి బూరా కోసం ఇల్లంతా వెదికాడు. కానీ అది ఎక్కడా కన్పించలేదు. తన కొమ్ము బూర ఏమైపోయిందో అని ఏడుస్తూ కూర్చున్నాడు. దయ్యం రాముడి ముందు ప్రత్యక్షమై "ఏడవకు" అని జరిగిన సంగతంతా చెప్పి "రాముడూ! మీ అన్నలిద్దరికీ సరియైన సమాధానం చెప్పాను. నేను నీకు నీ కోరికలను తీర్చే కొమ్ము బూరను ఇచ్చినా నువ్వు ఏనాడూ నీ కోరికలను తీర్చుకోవటానికి కొమ్ముబూరను ఉపయోగించుకోలేదు. కష్టపడి అభివృద్ధి చెందావు. నిజంగా నీలోని నిస్వార్థత, మంచి గుణం నన్నెంతో కదిల్చివేశాయి. నాది దయ్యం జన్మ. అయితేనేం. ఒక మంచి పని చేశానన్న తృప్తి నాకు మిగిల్చావు. నీ వంటి నిస్వార్థపరుడికి సహాయపడడం వల్ల నాకు ఈ దయ్యం జన్మ నుంచి దేవుడు విముక్తి ప్రసాదించాడు. వెళ్ళొస్తాను" అంటూ దయ్యం అదృశ్యమైపోయింది. తనకెంతో సహాయం చేసిన దయ్యం మళ్ళీ కన్పిస్తుందేమోనని రాముడు ఎదురు చూస్తూనే వున్నాడు.

\- యండమూరి శ్రీనివాస చక్రవర్తి



**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

## DR. RAVI CHENNAPRAGADA, MD
## &
## DR. GAURANG PATEL, MD

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# శ్రీ మద్రామాయణం - పరిచయం

- రాధిక శాస్త్రి, **Orefield, PA**

" వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే

వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షాద్రామాయణాత్మనా । "

వేద ప్రతిపాద్యుడగు పరమపురుషుడు దశరథపుత్రుడే శ్రీ రాముడుగా ఆవిర్భవింపగా, వేదము ప్రాచేతనుడగు వాల్మీకి వలన రామాయణ రూపమున ఆవిర్భవించినది.

" వేదైశ్య సర్వై రహమేవ వేద్యః"

భగవానుడే వేదములన్నిటిచేతను ప్రతిపాదింపబడువాడని తెలియుచున్నది.

వేదములు సర్వాధికారికములు కాకపోవుటచే వేదప్రతిపాద్యుడగు పరమపురుషుడు సర్వసులభుడే చూచి, తెలుసుకుని, చేరుటకు వీలుగా దశరథకుమారుడే జన్మలేనివాడు జన్మించెను. ఆ వేదవేద్యుని ప్రతిపాదించు వేదము వాల్మీకినుండి శ్రీ రామాయణముగా బయల్వెడలినది.

వేదములు రెండు భాగములు.. మొదటిది పూర్వభాగము ధర్మమును ప్రతిపాదించును. రెండవది ఉత్తరభాగము సర్వాంతర్యామియగు శ్రీ మన్నారాయణుని ప్రతిపాదించును.

ఈ లోకములో - పై స్వర్గాదిలోకములలో సుఖించుట అభ్యుదయము. పరమాత్మతో చేరి, మరొక జన్మపొందకుండ శాశ్వతము ఉండుట నిశ్శ్రేయము. ఈ రెండింటికి సాధనము ధర్మము. అట్టి సుఖము 1. ఇహలౌకికము, 2. పారలౌకికము, 3. శాశ్వతము అని మూడు విధములు.

ఈ లోకములో జీవించియున్నంతకాలము అనుభవించు సుఖమునకై ధర్మమునాచరించవలెను. వేదములలో పూర్వభాగము ధర్మమును, ఉత్తరభాగమయిన ఉపనిషత్తులు బ్రహ్మమును ప్రతిపాదించును. ఈ రెండును వేదముచే ప్రతిపాదింపబడునని, ఆ రెండును శ్రీ రాముడై జనించినవి.

శ్రీ రాముడు నరుడుగా అవతరించి వేదపూర్వభాగములో ప్రతిపాదింపబడిన ధర్మములనాచరించి " రామో విగ్రహవాన్ ధర్మః" అని ప్రసిద్ధి చెందినాడు. తాను సాక్షాత్తూ పరబ్రహ్మమై ఇతరులచే ఉపాసింపబడినాడు. ఇట్లు ధర్మబ్రహ్మములు రెండును ఒకే వేదమున ప్రతిపాదింపబడగా తాను బాహ్యముగ ధర్మస్వరూపుడై అంతరముగ బ్రహ్మస్వరూపుడై శ్రీ రాముడవతరించినాడు. శ్రీ రామాయణము వేదమే యగుటచే బాహ్యార్థమున భగవదారాధన రూపమగు ధర్మమును ఎట్లు ఆచరింపవలెనో నిరూపించును. అంతరముగ ఉపనిషత్ప్రతిపాదితమగు ఆరాధ్యుని స్వరూపమును నిరూపించును. ఈ విధముగ వేదము ప్రతిపాదించు ధర్మబ్రహ్మస్వరూపములనే రామాయణము ప్రతిపాదించుట చేతనే వాల్మీకి తన శిష్యులగు "కుశలవులకు", "వేదోప బృహణార్థాయ తావగ్రాహయత ప్రభుః" - వేదము చెప్పె దానిలోని అర్థము స్పష్టముగా అవగాహనయగుటకు ఉపబృంహణముగ రామాయణము నేర్పెను.

బాహ్యజీవితములో ఆచరించిన ధర్మమే మానవునికి చేతికర్రవలె శరీరము విడిచి ప్రయాణము చేయునపుడు జీవికి సాయపడునని కాళిదాసమహాకవి అభిజ్ఞానశాకుంతలమను నాటికలో చమత్కారముగ సూచించినాడు. కంచుకి అంతఃపురములో సంచరించు ఉద్యోగి. అతడు ఉద్యోగములోనున్నపుడు అవసరమున్నను, లేకపోయిననూ, చేతిలో కఱ్ఱపట్టుకొనవలెను. అట్లు వేత్రదండమును ధరించి అవసరమున్న వాడెంత శ్రద్ధగా పట్టుకుని తిరుగునో, అంతశ్శద్ధతో పట్టుకు తిరిగి, బాగా వృద్ధుడైన పిమ్మట తనలో తానిట్లు తలంచుచున్నాడు. -

" ఆచార ఇత్యవహితేన మయా ధృతా

యా వేత్రయష్టి రవరోధ గృహేషు రాజ్ఞః "

ఆచారమని నేను అంతఃపురంలో తిరుగునపుడు అవసరమున్నను, లేకపోయిననూ, అవసరమున్నవాడు పట్టుకొనినట్లే ఈ వేత్రదండమును ఎంతో శ్రద్ధతో పట్టుకొనినాను. "

" కాలేగతే బహుతిథే మమసైవజాతా

ప్రస్థాన విక్లబగతే రవలంబనార్థా. "

చాలాకాలము గడిచిన పిమ్మట, ఇపుడు నడకలో తొట్రుపాటు కల్గుచున్న నాకు ఆ దండమం ఊతగా నిలిచి కాపాడుతున్నది. అని.

ఈ వేత్రదండము వంటిదే ధర్మము. ధర్మము అనగా ధరింపబడునది, ధరించునది అని అర్థము. " ధర్మో రక్షతి రక్షితః" మనచే ధరింపబడినచో మనను ధరించునది ధర్మము. ధర్మము రెండువిధములు - 1. సామాన్యధర్మము - సమాజములోని ఇతరుల యెడల ప్రవర్తింపవలసిన విధము లౌకికధర్మము. స్వర్గాదిలోకములలో సుఖప్రాప్తి కొరకు చేయవలసిన తపోయజ్ఞాదులు వైదికధర్మములు. ఈ రెండును సామాన్యధర్మములు. 2. విశేషధర్మము - అజ్ఞానముచే ప్రకృతిలోబడి సంసారియై జన్మమృత్యువులను పొందుచున్న జీవుడు వానినుండి విడివడి శాశ్వతమైన ఆనందమును పొందుటకు తెలియదగిన జ్ఞానము విశేషధర్మము.

బాహ్యముగ సామాన్యధర్మములను, అంతరమున విశేషధర్మములను నిరూపించుటయే వేదముయొక్కయు, శ్రీ మద్రామాయణము యొక్క ముఖ్యోద్దేశ్యము. శ్రీ రాముడు సామాన్యధర్మములను తానాచరించి, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, సీతా, హనుమదాదులచే విశేషధర్మమును నిరూపింపజేసెను.

శ్రీ మద్రామాయణమున వాచ్యార్థము సామాన్యధర్మమును, వ్యంగ్యార్థము (లక్ష్యార్థము) విశేషధర్మమును నిరూపించును. రామాయణము కావ్యమగుటచే పైకి తెలియు అర్థముకాక, అంతరముగ ధ్వనిరూపమున వేరొక అర్థముండును. వాల్మీకి నోటినుండి ఆవిర్భవించిన వేదమే రామాయణమగుటచే, వేదమునందువలె ఇందును ధర్మస్వరూపము, బ్రహ్మస్వరూపము నిరూపింపబడినవి. అందువలన దీనిని వేదమునకు ఉపబృంహణము అనిరి. వేదములోని సూక్ష్మమగు అర్థములను విశదముగ తెలియజేయునది ఉపబృంహణము.

వేదము " సత్యం వద, ధర్మం చర " అని రాజువలె శాసించి చెప్పును., పురాణములు మిత్రునివలె ఏదో ఒక కథను చెప్పి దాని ద్వారా "ఇది చేయవలసినది, ఇది చేయకూడనిది " అని తెలియజేయును. అట్టివి భారతాదులు. కావ్యము ప్రేమించిన ప్రియురాలివలె మధురముగ మాటలాడుచు తన్మయత కల్గించి " ఇది చేయవలయును - ఇది చేయకూడదు " అని ఉపదేశింపకయే పురుషుడు తనంతతాను మంచి మార్గమున ప్రవర్తించునటుల చేయును.

శ్రీ మద్రామాయణము కావ్యమగుటచే శబ్దములోను, అర్థములోను గల మాధుర్యముచే తన్మయత్వమును కల్గించి సన్మార్గమున ప్రవర్తింపజేయును. ఇందు వాచ్యార్థము ధర్మమును, వ్యంగ్యార్థము (లక్ష్యార్థము) బ్రహ్మమును ప్రతిపాదించును. శ్రీ రాముడు బాహ్యముగ నరుడు, అంతరముగ పరబ్రహ్మము. రామాయణము బాహ్యముగ

రామకథాప్రధానము. అంతరముగ ఆత్మకథా నిరూపకము. అందుచే రామాయణమును అధ్యయనము చేయుట మానవత్వమును సంపూర్ణము చేసికొనుట. " రమంత యోగినః అస్మిన్ ఇతి రామః" యోగులు ఎవనియందు ఆనందించుచుందురో అతడు రాముడు - అనగా ఆనంద స్వరూపుడు ఆనందమునిచ్చువాడు, ఆనందము కలవాడు అగు పరమాత్మయే రాముడు. బ్రహ్మ ప్రేరేపించి, నారదుడుపదేశించి, వాల్మీకిచే రచింపబడనటుల చేసిన ఈ కావ్యము, బాహ్యముగ ధర్మ ప్రతిపాదకమయినను, అంతరముగ ఉపనిషదర్థ ప్రతిపాదకము కాకతప్పదు. ఈ విషయమును వాల్మీకిని గూర్చి ప్రార్థనగా వెలిసిన రెండు శ్లోకములు సూచించుచున్నవి.

1. కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం
ఆరుహ్యకవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్.

వాల్మీకి అను కోకిల కవిత్వమనెడి కొమ్మనెక్కి రామరామ అని మధురముగ మధురాక్షరముగ కూయుచున్నది. ఆ వాల్మీకి కోకిలకు నేను నమస్కరించుచున్నాను.

2. వాల్మీకేర్మని సింహస్య కవితావనచారిణః
శ్రుణ్వాన్ రామకథానాదం కోనయాతి పరాంగతమ్.

కవిత్వమనెడివనములో వాల్మీకిమునియనెడి సింహము సంచరించుచున్నది. ఆ సింహము రామకథను గర్జించుచున్నది. ఆ నాదమును వినినవాడెవడు పరగతిని పొందడు.

ఈ రెండు శ్లోకములలో వాల్మీకిని కోకిలతోను, సింహముతోను పోల్చిరి. కోకిల స్వరము మాధుర్యమునకు, సింహస్వరము గాంభీర్యమునకును ప్రసిద్ధిచెందినవి. మొదటి శ్లోకములో వాల్మీకి కోకిల. మామూలు కోకిల మధురముగ కూయును. కాని వాల్మీకి కోకిల మధురముగను, మధురాక్షరముగ కూడ కూసినది. ఇది కవిగా వాల్మీకియొక్క అతిశయమును నిరూపించును. కావ్యమునందు శబ్దములలో మాధుర్యము, అర్థములో మాధుర్యము రసములో అక్షరత్వము ఉండవలెను. రామాయణము కావ్యము అగుటచే శబ్దములు గానప్రధానములై, చెవికి మధురములైయుండును. అర్థము హృదయమునకు ఇంపై మధురముగా యుండును. దానియందలి అంతరార్థము అక్షరమై, అనగా నాశములేనిదై యుండును. అక్షరమనగా మార్పుచెందనిది. అది ఆత్మతత్త్వము. ఇట్లు కావ్యముగ రామాయణము మధురము - మధురాక్షరము.

రెండవ శ్లోకములో వాల్మీకి ముని. అతడు సంచరించునది కవితావనము. అందు ఆ సింహము రామకథను గర్జించును. దానిని వినువారు పరమపదమునొందుదురని అర్థము. ఇట్లు ఈ శ్లోకములలో బాహ్యార్థముగ రామకథయు, అంతరార్థమున ఆత్మకథయు గలవని తెలియుచున్నది.

రామాయణమను నామము చాలా విశిష్టమైనది.

1. రామునియొక్క చరితము రామాయణము. 'రామస్య ఆయనమ్, రామాయణమ్'. రాముని పొందించునది రామాయణము.. 'రామః అయ్యతే అదేన ఇతి రామాయణం.' ఇది రాముని చరితమే అయినను దీనిని చదివినవారిని, రాముని పొందించునట.

2. ఇందు సీతాదేవి చరిత్ర ప్రధానముగ నుండుటచే ఇది రామాయణము. 'కావ్యం రామాయణం. కృత్స్నం సీతాయాశ్చరితం మహత్'. రామాయణమంతయు సీతాదేవి చరితమే. 'రామాయాః ఆయనం - రామాయణం' రామా అనగా స్త్రీ - అనగా సీత - ఆమెయొక్క చరితము రామాయణము.

3. రాముడు అయనముగా కలవారి చరిత్ర.

4. రాముడు అయనమయివారి చరిత్ర రామాయణము.

రామాయణమున అన్నిపాత్రలును రామునే ఆశ్రయముగా చేసికొని సాగినవి. చిన్నకాకి మొదలు రావణునివరకు, శబరి మొదలు అగస్త్యునివరకు అందరకు రామునితో సాక్షాత్ సంబంధము ఇందులో కన్పించును. రాముడు వారిపై ఆధారపడి నిలిచినట్లుండును. అందుచే ఈ చరితమున రాముడు ఇతరులందరిలో, ఇతరులందరు రామునిలో పరస్పరము చేరినట్లుందురు. అందుచే రాముడు అయినము, అనగా ఆధారముగా కలవారి చరితము రామాయనము. రామునికి అయినముగా అయినవారి చరితము రామాయణము.

5. ఆత్మ చరితము

6. మనోవిజయము (పౌలస్త్యవధ) రామాయణము.

' .... సీతాయాశ్చరితం మహత్
పౌలస్త్యవధ మిత్యేవ చకార చరిత వ్రతః' బాలకాండ 4-7

సీతాచరిత, పౌలస్త్యవధ అని వాల్మీకి అనుటలో కూడా రహస్యార్థమున్నది. సీత ఆత్మస్వరూపమును నిరూపించుటకై అవతరించిన జగన్మాత. ఆమె శ్రీ రామునితో ఎన్నడును ఎడబాటులేక కలిసియుండు దేవి. కాని లోకులకు ఆత్మస్వరూపమును, ఆ ఆత్మ పరమాత్మలకుగల సంబంధమును, పరమాత్మతో ఆత్మ ఎడబాటునొంది బందము నొందుటకు గల కారణమును, మరల పరమాత్మతో చేరుటకు ప్రవర్తింపవలసినతీరును నిరూపించుటకై సీత రామాయణమున ప్రవర్తించినది. అందుచే సీతాచరితము అనగా ఆత్మ చరితము రామాయణము అని అర్థము స్ఫురించును. సీతను బంధించినవాడు కామమోహితుడగు రావణుడు. ఆత్మను బంధించునది కామమోహితమగు మనస్సు. ఆ మనస్సును జయించిననాడే ఆత్మ పరమాత్మతో చేరును. ఈ పౌలస్త్యవధయే మనోవిజయము - రామాయణము.

ఇట్లు రామాయణము, బాహ్యముగ 1. రామకథ, 2. సీతకథ, 3. రావణవధ. అంతరముగ, 1. బ్రహ్మకథ, 2. ఆత్మకథ, 3. మనోవధ.

మానవునికి ఆవశ్యకములగు పుత్ర, మిత్ర, భ్రాతృ, భర్తృ, శిష్య, శత్రు ధర్మములన్నిటిని శ్రీ రాముడిందు నిరూపించెను. స్త్రీ లకు ఆవశ్యకములగు ధర్మములను సీత నిరూపించెను. రాముడు భరతునకు కుశలప్రశ్నపూర్వకముగ రాజనీతినంతను ఉపదేశించెను. ఇట్లు రామాయణమంతయు ఒక ధర్మశాస్త్రమై సాగినది.

మానవజీవితమే రామాయణము. జీవితములో ధర్మము, అర్థము, కామము అను మూడును సాధింపదగిన పురుషార్థములు. అందు ధర్మము ప్రధానము. ధర్మముతో సంబంధములేని అర్థకామములు అనర్థహేతువులు. అందుచే ధర్మబద్ధముగ అర్థమును, కామమును ఉపయోగించుకొనవలెనని శ్రీ రాముడు తన నడవడిచే నిరూపించెను.

రామునకు పట్టాభిషేకము చేసెదనని దశరథుడు సభలో ప్రకటించి రామునితో చెప్పెను. ఆ విషయమెరిగి కైక తన వరములను కోరగా, దశరథుడు ధర్మమునకు కట్టుబడి, సత్యమును మీరలేక ఉన్న సమయమున, రాముడు తాను రాజ్యమును వీడి అరణ్యమునకేగుటకంగీరించెను. కానీ లక్ష్మణుడు తండ్రిని తీవ్రముగ విమర్శించెను. తండ్రిని బంధించి, రాజ్యమును స్వాధీనము చేసుకొనమని రామునకు చెప్పిన సందర్భంలో రాముడన్నమాటలు.

ధర్మార్థకామాః ఖలుతాత! లోకే
సమీక్షితా ధర్మఫలోదయేషు
ధర్మోయతస్స్యాత్ తదుపక్రమేత

యేత్మత సర్వేస్వుర సన్నివిష్టాః..... (అయోధ్య కాండ 21-59)

ధర్మార్థకామములు మూడును ధర్మబద్ధమగ ఆచరించిననాడు ధర్మఫలమునే ఒసగును. అట్లే ఒక్క ధర్మమునే ఆచరించినను, అర్థకామములు తమంతతామే నెరవేరును. అట్లుకాక అర్థమునకే ఆశపడి ధర్మమును వీడినచో 'ద్వేష్యో భవత్యర్థ పరోహిలోకే' (అయోధ్య కాండ 21-57) లోకము యొక్క ద్వేషమునకు గురియగును. ధర్మమును వీడి కామమును అనుభవించినచో 'కామాత్మతా ఖల్వపి న ప్రశస్తా ' (అయోధ్య 21-57) లోకముయొక్క నిందను పొందును. అందుచే ధర్మమునే ఆశ్రయించి రాజ్యమును వీడి వనమునకు ఏగుదమని లక్ష్మణుని అంగీకరింపజేసెను.

పురుష ప్రయత్నమే ఫలమునిచ్చునా? లేక దైవసహాయము ఉండవలెనా? అను విషయము రామాయణము నిరూపించినది. పురుషప్రయత్నమెంత ఉన్నను దైవము అనుకూలింపనినాడు ఫలము సిద్ధింపదు. శ్రీ రాముడు తన నడవడిలో ఈ రెంటికి సమన్వయము ఆవశ్యకమని ప్రదర్శించెను.

అరణ్యమునకు వెళ్ళమనినపుడు, లక్ష్మణుడు కైకేయిని, దశరథుని దూషించును. అపుడు శ్రీ రాముడు 'ఇది అంతయు దైవము చేసినదికాని కైక చేసినదికాదు. నిన్నటివరకు తన పుత్రునికంటె నన్నెక్కువగా ప్రేమించినది. ఈరోజు ఇట్లు మారినది ఇదియే దైవము.'

'అసంకల్పిత మేవేహ యదకస్మాత్ ప్రవర్తతే
నవర్త్యారంభమారబ్ధం నను దైవస్య కర్మతత్.' (అయోధ్య.23-16)

అనుకొనినపని ఆగిపోయి అనుకొనని విధముగ హఠాత్తుగా జరుగుటయే దైవము యొక్క పని. ఇది కైకది కాదని లక్ష్మణునికి బోధించెను. కాని లక్ష్మణుడు,

'విక్లబో ధైర్యహీనోయః నదైవ మనువర్తతే
వీరాస్సంభావితాత్మానో నదైవం పర్యపాసతే' (అయో 23-20)
'ప్రధావిత మహం దైవం పౌరుషేణ నివర్తయే.' (అయో 23-20)

'చేతకానివాడు, పిరికివాడు దైవమును అనుసరించియుండును. కాని వీరులమైన మనము కాదు. నేను ఆ దైవమును పరాక్రమముతో నివర్తింపజేయుదును' అని ఆవేశపడును. ఆపుడు శ్రీ రాముడు 'నాయనా! దైవము కనబడునది కాదు. దాని ఫలితము మాత్రమే కనబడును. లాభము, నష్టము, జయము, అపజయము మున్నగు ఫలములచే దాని వెనుక దైవము కారణముగానున్నదని తెలియుచుండును. అట్లు పట్టుబడని కనబడని దైవముతో నీవేమి యుద్ధము చేయుదువు? విరమింపుము. దైవమును అనుసరించుటయే మేలు.' అని చెప్పెను.

ఇట్లు రామాయణము మానవజీవితమున త్యాగ, భోగ సమన్వయమును, ధర్మార్థకామ సమన్వయమును, దైవ పౌరుష సమన్వయమును ఆవశ్యకములని నిరూపించినది. ఆ సుర ప్రవృత్తి నశించి, దైవ ప్రవృత్తి వృద్ధినొందుట మానవత్వము. అట్టి మానవత్వమును పెంపొందించుటయే శ్రీ మద్రామాయణము యొక్క ప్రధాన ప్రయోజనము.

ఈ విధముగ రామాయణము మానవజీవితము సుఖశాంతులతో సాగునట్లు ఉపదేశమునిచ్చు మహాగ్రంథము.

(పై వ్యాసానికి మూలగ్రంథం శ్రీ భాష్యం అప్పలాచార్యులవారి సుందరకాండ - తత్త్వదీపిక. దాని నుండి సంక్షిప్తంగా కొద్ది మార్పులు చేర్పులతో వ్రాయబడినది. ........ రాధిక శాస్త్రి)


# BRENTWOOD MORTGAGE COMPANY

ROOSEVELT PLAZA, 2 W NORTHFIELD ROAD, SUITE 204B, LIVINGSTON, NJ 07039

PHONE: (973) 597 0909 Email:brentwoodmtg@att.net FAX (973) 597 0880

**Contact: RANJIT BAROT**

**TAKE ADVANTAGE OF THE LOWEST RATES IN THE LAST 25 YEARS**

NO POINTS-COMPETITIVE RATES FROM NATION'S TOP LENDERS

- PURCHASE & REFINANCE
- 1-4 FAMILY, 2ND & INVESTMENT HOMES, CO-OPS, CONDOS
- REFINANCE WITH or WITHOUT CASH OUT (extra cash in your hands)
- CONSOLIDATE DEBT AT FIXED LOW RATES
- NO INCOME / NO ASSET PLANS
- JUMBO & SUPER JUMBO LOANS
- WE HAVE LIBOR PROGRAM (LOW FLUCTUATING ADJUSTABLE RATE PROGRAM BASED ON LONDON INDEX)

NJ Dept of Banking Licensed Mortgage Broker

MEMBER OF LIVINGSTON AREA CHAMBER OF COMMERCE

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

## ధరణి

### (ఊహా నృత్యనాటిక )

ధరణి 16 సంవత్సరముల నవ యవ్వని. త్రిగుణసుందరి. మాయలో పడి చక్కగా అలంకరించుకొని, అహము లేక, బుద్ధిగా తన ప్రియుడు నీలాంబరుడని తలచి ,ఆతని కొరకు పరుగులిడుతున్నది. వసంత ఋతు దేవత-వసంతలక్ష్మి ధరణి పరుగుకు సాయపడదలచినది.ఆమె పంచేంద్రియములు, వాని తన్మాత్రలను- అడవి జంతువులరూపం లో , పంచభుతముల రూపంలొ సాయపడుతుంది. కాని ధరణి అహంకారము పెరుగనంతవరకే సాయపడుతానన్నది. ధరణి ఆవిడ సహకారంతోఆనందంగా పరుగెత్తు తుంది కానీ అహంకార పూరిత అవుతుంది.వసంతలక్ష్మి-వసంత ఋతువు నిర్గమిస్తుంది

గ్రీష్మఋతువు రాగా సూర్యుడు ధరణిని పరీక్షించుటకు బ్రాహ్మణ వేషంలో వస్తాడు. ఆమె పరుగుకు కారణం ప్రశ్నించగా ధరణి అహంకారంతో తగు సమాధానం చెప్పక అవమానిస్తుంది. సూర్యుడు రుద్రుడై ఆమెను శపిస్తాడు. "ధరణి ను గమ్యం లేకుండా కాల చక్రంతో పాటు తిరుగుతూ ఉండమని" శాపం ఇస్తాడు.

సూర్యుడు తన కోపాన్ని ఎండల రూపంలో ప్రకటిస్తాడు. ధరణ ఆ ఎండలకు తట్టుకొలేక అలసినపుడు ఆ శాపం గురుక్తు వచ్చి సూర్యదేవుని "సర్వులను ఆ ఎండల బారి నుండి రక్షించమని" వేడు కొటుంది. సూర్యుడు చల్లబడగా వర్ష ఋతువు ప్రారంభం అవుతుంది. ధరణి ఆనందంగా పరుగిడుతుంది.అంతట సస్య శ్యామ లంగా ఉంటుంది.

హేమంత ఋతువు ప్రవేశిస్తుంది. ప్రకృతి ఒడలు విరుస్తుంది. తోడుకి,పొందుకి. శరత్కాలవెన్నెలలో జగతి ఊగుతుంది జీవనరాగంలో. ప్రతి సృష్టి ప్రారంభమవుతుంది. కాని ధరణి పరుగెత్తుతూనే ఉంటుంది ప్రియుని నీలాంబరుని కోసము.

ఆ గమ్యం చేరని పరుగులో ధరణి కు జ్ఞానోదయమవుతుంది. తన తత్వము లో పరతత్వాన్ని తెలుసు కొంటుంది.శివతత్వమును తెలుసుకొని ధరణి కాలగతిలో ఋతుచక్రంలో అలవక, ఆగక తిరుగుతూనే ఉంటుంది.

**ధరణి**

వలపుల వయ్యారి । చిలకల కొలికి
సిగ్గుల సొబగుల కలువ ధరణీ
పరువాల లలిత పరువెత్తె సఖుకై
అంబరునికై ! నీలాంబరునికై॥

నాధుని వలపు ల పిలుపే ఓమ్
కారమె
ఆతని తలపే ఊపిరియై
ప్రియుని పలుకుతొ చంచలనేత్రై,
సరసాగ్నిన తపన పడే తరుణీ
సిగ్గిల్లె పొందుకై, సృ ష్టికై ధరణీ ॥

పసుపు పచ్చని పూవులు తాపిన,
పచ్చని పైరుల వలువలు వేసెను
ఎదకొండలను , సిగ్గులను దాచె
జారె వాగులు, పయ్యెద మడత
నీలి కుంతల, వెలుగు ల ధరణీ ॥

శిరమున సూర్య, మనమున చంద్ర
ఒకటె దారిజూపగా,
కెంపు ముక్కెరయే, కర్ణ హరిత
కదంబమే సంశయాలను తీర్చగ,
మోవిపగడము ప్రేమ తొ వణికె
సింధూరం వలపు వెల్గు చిమ్మగ॥

ముత్తెపు సరములు సఖుని పలుకులై
చింతాకుపతకమే చెలికాని మమతై
నవరతన వడ్డియమే కోరికలు దాటి
త్రిగుణకుప్పెలు ఏగెరెగిరి పడగా
సంగీతమంజీరాలె గురు పాదసవ్వడులై
।

పంచభూతములతొ సరిసమముగ
పంచప్రాణములను అంతరమున నిలిపి
వయసు పొంగుల "అహము" ను
అణచి
బుద్ధిగ పన్నగ రాణీ వలె ధరణీ
పరువెత్తెను తన ప్రాణసఖుడు ,
నీలాంబరుని కై ॥

**వసంత ఋతుదేవత-వసంతలక్ష్మి ఆగమనం:**

**వసంతలక్ష్మి :**

ఆగుమా ! ఆగుమా! ఆరవిందవల్లీ !
ఏగెదవే పరుగున ఎచటకు తల్లీ !
ఎందులకే పరుగు ? ఏలనా పరుగు ?
ఏమాపద వచ్చెనమ్మా?
ఎరిగించవమ్మా?

**ధరణి:**

ఎవరమ్మా నీవు? నీవెవరమ్మా?
నన్నెందులకు ఆపెదవమ్మా?
ఆపదలేదమ్మా ! నను బోనిమ్మా?
ప్రాణసఖునికే ఈ పరుగు
అంబరునికై ఈ పరుగు॥

**వసంతలక్ష్మి:**

వసంతలక్ష్మిని నేను! వాసంతిని నేను!
నే చెలియగ నీ పరుగున
చేదోడుగ నేనుండెదను!
నీ "అహము" పెరుగనంతవరకు,
వలపు తాపము మించనంతవరకు
చేదోడుగ నేనుండెదను!

**(వసంతలక్ష్మి ధరణి కి పంచేంద్రియములు, తన్మాత్రలనూ అడవి జంతువుల రూపంలో, పంచభూతములను తోడుగా పంపుతుంది.)**

నెమళ్ళు ప్రవేశం.(ప్రకృతి కన్నులు)

**నెమలి:**

మయూరమును నేను,
వయ్యారమును ఒలుక,

పురివిరియగ మబ్బుల
పులకి0తల ఆడెద!
ప్రకృతి మాత కన్నుల0,
ప్రకృతి అ0ద0 జూసి
పరవశి0చవె పడతి! ||మ||

**సి0హము ప్రవేశ0–**
**(ముక్కు,వాసనామయ0–**
**జగత్తున0గు కోరికలు )**

అడవికి రాజును నేను,
సి0గరాజును నేను!
నేను0డెద నీ వె0ట!
మృగముల,మెకములు,
చిరుతలు,దుప్పులు
నీ దరికేరావు !
ఆన0దపుట0చులు ప్రకృతిన జూడవే!
భూమిన సృష్టిని జూడవే!
సర్వము నీవెగ జూడవే! వాసన మయ
జగమును దాటి పోవె!
ఆన0దమయీ ! ||

**ఏనుగు ప్రవేశ0–(కర్ణము / చెవి–**
**శబ్ధమునకు ప్రాముఖ్యత)**

నేనే కరిరాజును, గజే0ద్రుడను !
శబ్ధ పరిధికి రాజును !
నా కర్ణములే నీవిగ ము0దుకు పోవె!
గణపతినె తోడు0డెద !
విఘ్నరాజె నేను0డెదను ! ||

**జి0కలు ప్రవేశ0:–(స్పర్శకు**
**ప్రాముఖ్య0)**

నేనే జి0కను. సీతమ్మ కథకు వ0కను.
గాలివాటు దానిని, స్పర్శ యే
నాజీవన0,
లేచిగురులాటి సుకుమారిని
మెకములు తోడు నాకు.
నీ పరుగే నా పరుగె యు0టీ!||

**అశ్వము ప్రవేశ0:–విశ్వాసమునకు**
**చిహ్న0.**
**క0ఠము, వాక్కునకు ప్రాధాన్యత)**

అశ్వమును నేనూ, అభయము నేను,
తు0బుర నాదము మాదే!
మా ఱేడు హయగ్రీవుడు బోధి0చే
అగస్త్యునకు త్రిపుర రహస్యము! ||

**ప0చభూతములు ప్రవేశ0:**

–ఆకాశ రాజును నేను,
అన0త చోటు నాది!
–నిర0తర యాన0 నాది,
ఊచ్ఛ్వాస,నిశ్వాస గాలిని!
–ప0చాగ్నుల అగ్నిని,
ప0చప్రాణములను నిలిపెద!
–శివగ0గను నేను, శరీరమున నీటిని!
–సర్వమూలమును నేను, పదార్థ
భూమిని నేను.

**(సామూహిక0గా ఇలా**
**అ0టారు)**

పూవులు తూగేటి ఊయలాయెనే
సు0దరికి,
కాయలు కామాన్ని పె0చెను, కలల
రాణికి,
వి0దును జేసెను వస0తలక్ష్మి
ధరణి ప0చే0ద్రియాలకు.
ప్రియుని తలపులే మనసు ని0పెనే
పరువ0 వలపులే పె0చెను అహమును,
పెరిగెను తాపము ధరణికి.
తిరిగెను వస0తలక్ష్మి!
వెను తిరిగెనువస0తలక్ష్మి!||

**(వస0తఋతువు నిర్గమన0:)**

**ధరణి:**

వస0తలక్ష్మి! వెను దిరిగితివా!
నా తాపమును పసిగడితివే,
నా అహమును కనుగొ0టివే!
(నే త్రిపురనే, త్రిగుణ సు0దరినే)
ప0చే0ద్రియముల వి0దుకు,
ప0చభూతముల తోడుకు,
వ0దనాలమ్మా!నీకు వ0దనాలమ్మా!
ప్రాణసఖుని తలపులకు నా మనసు
నీరాజనమివ్వగా, పరువెత్తనీవే
నీలా0బరునికె.

**(ధరణ అహ0కారపూరితయై,**
**ఆన0దముతోపరుగు**
**న0దుకొ0టు0ది.)**

**గ్రీష్మ ఋతువు ప్రవేశ0.**
**–సూర్యుడు బ్రాహ్మణుని**
**వేషములో వస్తాడు.**

**సూర్యుడు :**

పరువాల సుకుమారీ !
పరుగులేల సుకుమారీ!
మరులు గ్రోలు నీ మోము అలసినదే !
సుకుమారీ!
ఆగుమాగుమా! ఆతివా! ఆగుమా!||

**(ధరణి ఆగకు0డా పరుగెత్తుతూ.**
**. .)**

ఎవరోయి1 నీ వెవరోయి!
నన్నాపుటకు?నీ వెవరోయి?
నీ పనిన చనవోయి!
నన్నేల ఆపెద వోయి?

**సూర్యుడు:**

జాలి కలిగినదే నిను జూసిన
జాబిల్లి వ0టిదానివే ?
ఏక్కడికే ఈ పరుగు?
ఏలనా ఈ పరుగు ?

**ధరణి:**

పోవోయి!పూజారయ్యా!
నీ కె0దుకయ్యా! నావివరము?
(విస,విస నడచి.. . మళ్ళీకోప0గా)
త్రిపుర సు0దరిని నేను!
సత్యభామను నేను!
కృష్ణసతిని నేను. రుక్మిణిని నేను!
సీతను నేను, కవితను నేను,
మధురవాణిని. నేనే మహారాజ్ఞిని.
శక్తిని నేను. రక్తిని నేను. ఎ0కిని నేను.
భావనను నేను!
అహ0భావమును నేను.

**సూర్యుడు:**

గుణసు0దరివి నీవా ?
సత్యభామవు నీవా !?
సీత ఓరివేది? కన్నెర హొయలేవి?
కల్లబొల్లి కబురులె0దుకే ?
వట్టి మాటలె0దుకే ?
వెటకారము సేయకే!
ప్రేమమయి ఎ0కిని.
మధురవాణివి నీవా?
మహారాణివి నీవా ?
అయితే ఈ పరుగె0దుకే ?

**ధర ణీ కోప0గా. . .**

ఓరోరి ! నీ కెందుకయ్యా!
నీ దారిన నివు పోవయ్యా! ||
**(ధరణీ ఆగకుండా పరుగెత్తుతుంది. . . . )**
**సూర్యుడు : (కోపంగా. . . . )**
ఓసీ! యువతీ ! అజ్ఞానమయీ !
కనుకావరముతో ధిక్కారము సేసితివే
కాలదన్నితివే ప్రకృతి శక్తిని, సూర్యుని!
శపించెద! కామిని !
"కాలచక్రమై పోదుగాక !
నీ పరుగుకు గమ్యము లేకుండుగాక!
ఈ సూర్యుని మాట
పొల్లుబోదుకాదె !"
**(ధరణీ వెనుదిరిగి జూసి తల విదిలించుకొని పొగరుగా వెడుతుంది. సూర్యుడు తన కోపాన్ని ఈ విధంగా ప్రకటిస్తాడు.)**
వేడిగాలులూ వడగాడ్పులూ!
నేల అట్టుడికిపోయి పర్రలు బారె,
గరికలు మండిపోయెను,
చేలు చదును బారె,
నీరింకిపోయె నూ,
నదులు ఎండిపోయెనూ,
మెకముల ముఖములు వేలాడే,
పసరులు గరికలు వాడిపోయె
కొమ్మ ధరణి వేడికి వేలాడిపోయెను.

నీరులేక, మేత లేక, నలిగిన దేహాలూ,
నడువలేక, నిలువలేక, వాలె దేహాలూ,
ధరణీ డస్సిపోయె, ధరణీ డస్సిపోయె,
ప్రియసఖుని తలచె,
పరమాత్మను తలచె,
మతిని మెదలె సూర్యుడు,
ఆతని శాపము,
అహము లేక అణుకువన
వేడె ధరణి సూర్యుని.
**(ధరణీ సూర్యునికి మ్రొక్కుతుంది. ..)**
**ధరణీ:**
మిత్రుడా! మిహిరుడా! మిడిసిపడితిని.
మతిని భక్తిరహితనై , భంగపరచితి.
మండుటెండలతో మండిపడితివి,
మంది,మెకములు మలమల మాడిరి
సర్వులకు సాయపడ రావా !
సూర్యదేవా!రావా ! సూర్యదేవా!
**(వర్ష ఋతువు – ప్రవేశం)**
**కథకుడు:**
నీలాంబరుడు నవ్వెను,
నీలిమేఘముల పంపెను,
ఉరుముల ఉరుకులు ,
మెరుపుల సిందులు,
మెకముల పరుగులు, తరుల వరుగులు
వానల తడియల మోహానాంగి వలె
పరువెత్తెను మైమరచి ధరణీ!

జగతి తడిసెను.
ధరణీ ఒడలు తడిసెను.
జలపాతాలే పయ్యెద మడతాయెనే!
పసిమిపూలు (పసిరిక) ఒడల చుట్టెనే !
పూలజాలరులే మెడల వేసే,
సిగ్గుల తరుణీ, ధరణీ, పరువెత్తె
నీలాంబరునికై ||
**(హేమంత ఋతువు ప్రవేశం)**
గిరులు కట్టె పసిరిక ఒడుపులు,
తరులు కట్టె వన్నెల ఆకుచీరెలు,
మెకములు మెత్తని జూలు కప్పుకొనె,
పయ్యెద సవరించె ధరణీ ప్రియునికై
ప్రకృతి ఒడలు విదిలించె తోడుకై,
పొందుకై ||
**(శరత్కాలము ప్రవేశం)**
వెండి వెన్నెలలు జాలువారినవి,
(శరత్కాలపు వెండి వెన్నెలలు
జాలువారినవి)
వెచ్చని తలపుల వాలిన కనులు,
చలిచలి వణుకుల, గిలిగిలి గింతల
సిగ్గుల మోములు పరువెత్తె
ప్రియులకై ||
**(శిశిర ఋతువు ప్రవేశం)**
కొమ్మ కొమ్మ రాచుకొనె,
పువ్వు పువ్వు తగులుకొనె,
తరుల వన్నె ఆకుచీరెలు నేలనంటే,
మెకశుకపిక మధుర ప్రేమలాలసలో
జగతి ఊగినది జీవనరాగంలో,
నవరాగంలో
మదవతి ధరణీ పరుగెత్తె పన్నగరాణి
వోలే ||

జ్ఞానోదయమాయె ధరణికి !
(తనలో)
నీలాంబరుడు ప్రణవము పూరించెను. .
. . .ఓం. . .
వినిపించెను వేదములు,
శ్రీవిద్యను నేర్పించెను
అరువదినాలుగు కళలు నేర్పించెను,
విద్యల విలువ తెలిసొచ్చెను
తన తత్వమున పరతత్వము తెలిసె.
శివతత్వము తెలిసె సుందరముగ.

పరుగులు తీసె ధరణీ
జీవిత చక్రములో
అలుపులేక ఆదమరువక కాలగతిలో
సంప్రదాయ సంపదల,
విద్యయే విలువని
నవ్య భరితమైన ఈ ఋతుచక్రములో
సాగిపోనిమ్మని పరుగులుతీసె, పడతీ!
తానా తందనాలు సాగిపొమ్మనీ!
**రచన: "సాయిలక్ష్మి" (కాళ్ళకూరి లక్ష్మిరావు, సిన్‌సినాటి,ఒహాయో**
**సంగీతము: శాంతి పద్మజ, లారన్స్‌బర్గ్,ఒహాయో**
**నృత్యము: ధూళిపాళ అపర్ణ సిన్‌సినాటి,ఒహాయో**
ధరణి :చింతా దీప్తి
నాట్యకారులు: సిన్‌సినాటి వాస్తవ్యులు
**"పదకొండవ తానా వారికోత్సవము, 1999, సిన్‌సినాటిలో , ఒహాయోలో ప్రదర్శించబడినది.**

Sailakshmi",5008
Columbia Circle,
Hamilton, OH-45011.

# మెఱుపులు: ''రాగినాణెము''

ఆచార్య వేమూరి వేంకట రామనాథం, **Piscataway, NJ**

నాలుగు రోజులక్రింద బోస్టను పరిసరాలలో నాకు కలిగిన ఊహలు కొన్ని యీ మెఱుపుగా రూపొందిస్తున్నాను. ఉదయం నా మామూలు ప్రకారం నడక కొనసాగించబోయినప్పుడు ఈ మెఱుపు తళుక్కుమన్నది. నేనున్నచోట ఆ సమయంలో ఎండ సుమారు రెండువందల గజాలమేర మాత్రం చక్కగా ఉంది. మిగత చుట్టుప్రక్కల చెట్లు ధనవంతుల ఎత్తు భవనాలు సూర్యుని తేజస్సుకు కొంత దుప్పటి కప్పినాయి. సరే, నాకు కావలసినది ఇరువది నిముషాల కాళ్ళ వ్యాయాయమే కాబట్టి, ఆ ఎండ ప్రదేశములో అటు ఇటు తిరగ మొదలుపెట్టాను.

మొదటి చుట్టులో ప్రక్కనున్న యిళ్ళను, వాటి ముందుగల తపాలా పెట్టెలక్రింద అమర్చబడిన ప్లాస్టిక్‌పూల తీవెలను చూస్తూ, మెల్లగా నడుస్తూ వెళ్ళాను. ఠపీమని ఒకచోట కళ్ళకు తళ్ళుకులాగా ఒక దృశ్యం తటస్థించింది. నిలిచి చూతునుగదా నేలమీద ఒక రాగినాణెము పడి ఉంది. సూర్యభగవానుని చిరునవ్వులో అది తళుక్కుమన్నది. దానివంక వెనుదిరిగి చూస్తూ చూస్తూ ముందుకు సాగివెళ్ళాను. ఆ చుట్టు పూర్తి అయ్యే తిరుగు నడకలో అదే త్రోవను నడచాను గాని, ఆ నాణెము తటాలున కనపడలేదు. అది నా దృష్టిదోషమే అయి ఉండాలి, ఆ రెండు మూడు నిముసాలలో అది యెక్కడకు పరుగెత్తి ఉంటుంది? పైగా ఆ ప్రాంతంలో ఆవేళకు నేనొక్కడనే రోడ్డుమీద ఉన్నాను.

రెండవ చుట్టులో కొంచెం జాగ్రత్తగా నడుస్తూ ఆ నాణెము కోసం ప్రత్యేకంగా జాగ్రత్త వహించాను. అది అగుపడ్డది, వెనుక ఉన్న స్థలంలోనే. అది సెంటు నాణెము. ఎవరు పారవేసుకొన్నారో, అయినా దాని విలువ యెంతలే అని మనస్సులో ఒక తలపు చెలరేగింది.

ఈ సెంటు నాణెము గ్రోసరీ దుకాణాలలో మనకు తిరిగి రావలసిన చిల్లర అయినప్పుడు, మనలో చాలమంది అది తమ చేతిలో బిల్లుతోపాటు, పడేలోగానే ముందుకు దూసుకపోతారు. కొన్నిచోట్ల అలాంటి కౌంటర్లలో ఒక దిబ్బెనలాంటిది ఉంటుంది, ఇలాంటి సెంట్లు అందులో చేరుతాయి. ఆవి చివరకు ఏదో ధర్మకార్యానికి పోతాయి అని అనుకుందాం.

ఇలాంటి చిన్న నాణెమును గూర్చి ఒకటి రెండు అంశాలు మనస్సులో ప్రాకినాయి. ఎన్నో సంవత్సరాల క్రింద నేను ఇంగ్లండులో ఉన్నప్పుడు పెన్నీ నాణెము ఉండేది, విక్టోరియా మహారాణీ బొమ్మతో, ఆమెకు తగిన గౌరవం చేకూర్చే పరిమాణంలో. దానిలోహం విలువ ఈ రోజలలో దాని ద్రవ్యపు విలువకు ఎన్నో రెట్లు ఉంటుంది.

నేను యునైటెడ్ నేషన్సులో పనిచేసేప్పుడు అనేకదేశాలు తిరిగే అవకాశం ఉండేది. వివిధదేశాల నాణెములను సేకరించవలెనని సరదాగా ఉండేది. ఒక విచిత్రమైన అనుభవం గుర్తుకు వస్తున్నది. ఉగాండాలో చిన్న నాణెములను నా కళ్ళతో నేను చూడలేదు. నా స్థానికమిత్రుడొకనిని అడిగాను. 'ఇదేమయ్యా, ఒకటి నాకు సంపాదించి పెట్టు' మని నేననగానే, ఆయన అన్నాడు, మా చిన్ననాణెములు కేవలం బిల్లుల లెక్కలు కట్టటానికే కాని, మా చేతులతో మేము ఉపయోగించటానికి కాదు.''

మఱొకదేశంలో- ఒక కరిబియన్ దీవిలో- నాణెములు చాల దొరికినాయి కాని, అన్నిటిలో చిన్నది - సుమారు నూరవవంతుది - ఎంత ప్రయత్నించినా దొరకలేదు. చివరకు ఒకడు దయతో ఇస్తానన్నాడు, కాని దాని ''వెలగా''నేను ఏబదిరెళ్ళు ఇస్తే!

ఇలాంటి చిన్న నాణెములను గుఱించిన ఊహలెన్నో నా మనస్సులో పరుగెత్తినాయి. ఆ తడవ తిరిగి రావటంలో నాకళ్ళు మళ్ళీ ఆ నాణెము మీద పడ్డాయి. ముందుకుపోతూ ఉండగా, తటాలున ఒక ఊహతట్టింది. నేను చాలరోజులుగా వింటూవచ్చాను, రాగినాణెము దొరికితే అదృష్టమని, దానివిలువ దాని ద్రవ్యపు విలువకాదు, అది అదృష్టకారణం అవటంలో. అ-మూల్యమైన ఒకసృష్టిలో అమూల్యమైన ప్రయోజనం మఱొక సృష్టికి కలిగించగల మానవాతీతశక్తికి ఇదొక ఉదాహరణ అనిపించింది. నిజానికి నాకనిపించింది, మనకెన్ని వస్తువులు అక్కడక్కడ దొరకటంలేదు, కాని రాగినాణెములు ఎన్నిమార్లు మనకు దొరుకుతున్నాయి? ఈ విశ్వాసంలో ఏదో అంతరార్థం ఉండి ఉండాలి.

ఈ విధంగా ఆలోచిస్తూ ఆతరువాత తడవ అటు తిరిగివచ్చే సమయంలో నాకు గట్టిగా తోచింది, ఆ నాణెము తీసికోవాలని. దానిని దరిచేరిన నిముసంలో నా మనస్సును గట్టిగా తట్టినట్టు ఒక సందేహం ఉద్భవించింది. అది తీసికొంటే, అది దొంగతనం క్రిందకు వస్తుందా? కాని వెంటనే ఎదురు ఆలోచన రేకెత్తింది, కొంత మొత్తానికి - బహుశ ఏ ఇరవైడాలర్లో - తక్కువగా ఎక్కడైన దొరికితే అది తీసికొని ఉంచుకొనటం నేరంకాదు అని విన్నాను. ఇది నిజమోకాదో నేను నిర్ణయించుకొనవలసిన అవసరం అంతవఱకు కలగలేదు. ఈ వినికిడి ఎంతవఱకు నిజమో కాదో గాని, ఒక్క ''సెంటు'' నాణెము వీధిలో పడిఉన్నది తీసికొనటంలో దోషం లేదేమోనని నాకు తోచదొడగింది; పైగా అది దాని ద్రవ్యపువిలువకోసం కాదాయె, కేవలం దాని ''అదృష్టశక్తి'' ని భ్రమించిగదా, నిజానికి దానిని ద్రవ్యంగా వెచ్చించనే వెచ్చించను గదా!

ఈ ఆలోచనలతో నడకసాగిస్తూ అప్పటికే ఆనాణెమున్న స్థలానికి పదిగజాలు దాటివెళ్ళాను. తిరిగి అడుగువేసి అది తీసికొనటం అంతగా భావ్యం కాదన్నట్లు నాలో ఊహ కలిగింది. సరే, మించిపోయినదేముంది, తరువాతి తడవ అటువస్తానుగదా, అప్పుడు..... అనుకుంటూ కొంత ఉత్సాహంతో త్వరగా తరువాతి తడవ నడక మొదలుపెట్టాను. మనస్సును గట్టిపఱచుకొని ఆనాణెమునకు పది అడుగులు దూరంలో ఉన్నానోలేదో, నా దురదృష్టం అన్నట్లు అక్కడకు దగ్గఱగా ఇద్దఱు యువకులు నిలబడి ఉన్నారు. వీరు ఎక్కడనుండి

ఊడిపడ్డారా అనుకుంటూ నా త్రోవను నా నడక సాగించాను, మధ్యమధ్య వెనుకవైపు చూస్తూ.

మలుల అటునేను తిరిగివస్తూ ఉన్న సమయంలో గమనించాను వారు ప్రక్కయింటిలో వారయిఉంటారని, ఎందుకంటే, తమ సిగరెట్టు ముక్కలు క్రిందపారవేస్తూ, చేతులు దులుపుకుంటూ ఇళ్ళలోకి వెడుతున్నారు. బహుశ: ఇంటిలో కాల్చటానికి అవకాశంలేక, లేక పెద్దల అనుమతిలేక, వారు బయటికి వచ్చి, తమ తప్పనిసరి చర్య పూర్తికాగానే యింట్లోకి వెళ్ళిఉంటారు. ఏమయితేనేమి, వారి సిగరెట్టు అవసరంతో నా అదృష్టం వెనుకకు పోయింది, అనుకుంటూ నడక ముందుకు సాగించాను.

ఈమారు ఏమయినాసరే ఆచిన్న నాణెము ఎత్తి తీసికొనిపోవ నిశ్చయించాను. అంతలో కొంచెం గాలిరేగింది. టి.వి. వాతావరణ పండితుడు చెప్పకపోయినా, అది క్షణంలో రెచ్చిపోయింది. ఆకులు ఇటు అటు చెల్లాచెదరుగా రాలుతూ ఎగురుతూ చిన్నచిన్న కుప్పలుగా కూడుకుంటున్నాయి. నా మఫ్లరు మెడచుట్టుత్రిప్పి, నడచాను; కాని ఆనాణెము ఏస్థలంలో ఉన్నదో అంత సులభంగా పసికట్టలేక పోయాను, ఆకుల ఆగడంమూలంగా. అయినా తీక్ష్ణంగా అటే చూస్తూ ఉండగా ఒకచోట గప్పున మెఱసింది ఆ నాణెము. అప్పటికే కొంతముందుకు వెళ్ళి ఉన్నాను. వెనుకకు తిరిగివచ్చి ఆ ఆకులకుప్పను కదలించటం అంత యుక్తంగా తోచక, ఈమారు చూద్దామనుకుంటూ, అది ఏ యింటికి ప్రక్కగా నిలిచిఉన్నదో మనసులో ధ్రువపఱచుకున్నాను. ఆ ప్రక్కనున్న పోస్టుపెట్టెమీద నంబరు కొట్టవచ్చినట్లుఉంది. సరే, యిక ఆ నాణెము చిక్కించుకొన్నట్లే అన్న ధైర్యంతో ఒకటిరెండు నిముసాలు ముందుకు నడిచి వెనుదిరిగాను చివరితడవగా. సంతోషంతో అడుగులువేసుకుంటూ వస్తున్న నాకు ప్రక్కను పోతున్న కారుమోత వినబడి, తటాలున పేవ్మెంటు మీదకు ఎక్కాను. ఆకారు మెల్లగా ఆప్రక్కనే ఆగింది. నా దురదృష్టవశాత్తు ఆనాణెము దానిక్రింద ఉండిపోయింది.

అరెరే, అనుకుంటూ, అయినా ఎంతసేపు కారు ఇక్కడ నిలుస్తుందిలే, అన్న ఊహతో (అంతకుమించిన ఆశతో) ఆ ప్రక్కలనే ఇటు అటు రెండుమూడు నిముసాలు తిరుగుతూ గడిపాను. ఆకారునుండి ఇద్దఱు దిగారు; చేతిలో ప్లంబింగు పనిముట్లు పట్టుకొని ఆ ప్రక్కయింటిలోకి వెళ్ళారు.

ఆ కారు త్వరలో అక్కడనుండి కదలేయోగం లేదని నిశ్చయించుకొన్నాను. గాలియెక్కువై చలికూడవేస్తోంది. త్వరలో ఇల్లు చేరుకొనటం మంచిదని వెనుదిరిగాను.

తరువాత రెండుగంటలలో నేను ఆ ఊరు వదలేసమయం ఆసన్నమయింది. ఒక్కసారి యింటిబైటకువచ్చి ఆనాణెమున్న స్థలంవైపుచూశాను. ఆకారు ఇంకా అక్కడనే ఉంది. ఆ నాణెము ఎవరికి దక్కవలసిఉన్నదో అనుకుంటూ లోపలకువెళ్ళాను. "టీ సిద్ధమయింది, త్రాగివెళ్ళండి" అన్న గృహస్థు కేకవిని.

వారి ఆతిథ్యం పొగడుతూ, తగురీతిని కృతజ్ఞతలు తెల్పుతూ, కొంతసమయం గడిపాను. "క్రిందటిరాత్రి సగంచూసి నిద్రవచ్చి పడుకున్న కాసెట్ చిత్రం పూర్తిగా చూసివెళ్ళండి" అన్న వారి సలహాతో కొంతసేపు సోఫాలో దిగబడ్డాను. చిత్రం పూర్తిఅయింది, గాలిజోరు దగ్గింది. నా సంచీతీసికొని బైటకువచ్చాను.

అనుకొనకుండానే నాదృష్టి ఆనాణెము పసిగట్టిన తావుమీద పడింది. చెదరిపడియున్న ఆకులను అప్పుడే తుడిచి ప్రక్కనొక కుప్పగా చేస్తున్నారు, ఆనంబరు ఇంటివారనుకుంటాను.

ఆ నాణెము కోసం చూపులు నిగిడ్చి చూశాను. అది కనపడలేదు. అది ఏ స్థలంలో చూశానో అది మాత్రం అద్దంలాగా నిగనిగలాడుతున్నది.......

---

## భారతావని

హిమపర్వతశ్రేణి ఉత్తరాన అండగా
హిందూ మహాసముద్రం దక్షిణాన వుండగా

త్రిమూర్తుల దేవెనలు సింధు, గంగ, బ్రహ్మపుత్రులుగా
చతుర్వేదములనే నోచుకున్న భారతమాతపుత్రులుగా

ఉన్నత సంస్కృతీ వారసులు ఏకజాతీయులే
ఉత్తరాన దక్షిణాన ఉన్నది భారతీయులే

ఆర్యులని ద్రావిడులని వేరుచేసి
కులభాష బేధాలను పెంపుచేసి

ఆలయాలు, విశ్వవిద్యాలయాలు కూల్చి
భరతుని దేశాన్ని భాగాలుగా పంచి

కత్తికటారులతో, కర్కశంతో దశ శతాబ్దాల
దారుణకాండను సాగిస్తూ

తుపాకులతో, తెల్లతోలున దాచిన మలిన
మర్మాలతో మానని గాయంచేసి వెళ్ళినా

ఎంతకాలం ఆక్రమణలదారుల ఆరడి
మరెంతకాలం స్వీయవిధ్వంసనా సరళి

అహింస, సర్వాదరణ అతిప్రియం అయినా
అసమర్థత, కర్మత్యాగం జాతికి కళంకాలు కావా?

\- రమ్య
**Stanhope, NJ**

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

---

# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114 http://www.mitiweb.com**
**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**
**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

**GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW**

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

**Linux/UNIX/SOLARIS Admin.**
**Microsoft Technologies including .NET.**
**Oracle DBA.**
**Data Warehousing.**
**PeopleSoft.**
**Networking and other HOT technologies.**

**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

**People Soft CRM developers.**
**Oracle DBAs.**
**Cisco Network Engineers.**
**SIEBEL Developers.**
**Data warehousing and ETL Developers.**
**VB/ASP/.NET Web developers with Microsoft Certification.**

**Send your resumes to Jobs@mitiweb.com**

**With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.**

# నేస్తం

- గోగినేని మణి

దారికడ్డంగా కూర్చుని కార్డ్సు ఆడుకుంటున్న మిత్రబృందాన్ని దాటుకుంటూ వెళ్ళి గదిలో ఒకవారగా ఉన్న మంచంపై నాగేంద్ర పడుకున్నాడు. సీరియస్‌గా సీలింగ్‌కేసి చూస్తూ పడుకున్న అతనివేపు అంతా తలలుతిప్పి ఒక క్షణం చూశారు. "ఏంట్రా... అలా ఆముదం తాగిన మొహం పెట్టావ్, ఏమయింది? " నరహరి అడిగాడు. పోజు మార్చకుండానే గట్టిగా నిట్టూర్చి చెప్పాడు- "ప్రతి బియ్యపు గింజ మీదా తినేవాడి పేరు రాసిపెట్టి వుంటుందట! అలాగే ఏ రోజు ఏం అనుభవించాలో మన నుదుటిమీద ముందే రాసిపెట్టి ఉంటుంది కాబోలు! లేకపోతే ఎపుడూలేంది నేనివాళ ఆ పి.పి.గాడి రూమ్‌కెందుకెళ్ళాలీ..."

"గది గోడలు కంపించేటంత గట్టిగా అలా సీరియస్‌గా నిట్టూర్చే బదులు విషయం ఏమిటో వివరిస్తే సంతోషిస్తాం" శర్మ చిరాకు పడ్డాడు. నాగేంద్ర లేచి కూర్చుని వివరించాడు - "నేనిక్కడకు వస్తూ మధ్యలో పి.పి.గాడి రూమ్‌కెళ్ళా. వాడు యథాప్రకారం టేబుల్ ముందు కూర్చుని పుస్తకంలో తలదూర్చి రుబ్బేస్తున్నాడు. 'రెండు వందలుంటే సర్దుతావా? ' అనడిగా. జేబులో నుండి డబ్బు తీస్తూ 'బుక్స్ ఏమైనా కొనాలా.. లేక మెస్‌బిల్ కట్టటానికి తగ్గిందా' అనడిగాడు. నేను సిన్సియర్‌గా నిజమే చెప్పా. 'మూడు నెలల నుండీ లైనేస్తున్న అమ్మాయి ఈ రోజు తనని చూసి నవ్విందని కె.ఆర్. తాజ్‌లో డిన్నరిస్తున్నాడు. వాడిదగ్గరున్నది సరిపోకపోతే అవసరానికుంటుందని నన్నూ ఓ అయిదొందలు తెమ్మన్నాడు. నా దగ్గిర మూడే ఉన్నాయని నిన్నడిగా' అన్నా. నా మాటలు పూర్తయీ అవకముందే వాడు డబ్బు జేబులో పెట్టేసుకుని 'సారీ రా... నా దగ్గిరా నా ఖర్చులుకి సరిపడా మాత్రమే ఉన్నాయి. రేపు ఎపుడైనా నా అవసరానికి ఇబ్బందిపడాల్సి వస్తే, నీకు ముఖ్యమైన అవసరానికిచ్చాను గదా అనే సంతృప్తి కలగాలి గానీ, జల్సా చేయటానికిచ్చి నేనవసరంగా ఇబ్బంది పడుతున్నాననే చిరాకు కలగకూడదు' అని చెప్పి ఇక మరోమాట లేదన్నట్లుగా పుస్తకంలో తలదూర్చేశాడు!"

"సరేలే... ఈ మాత్రం దానికేనా నువ్వంతలా విషాదాన్ని అభినయించేస్తున్నావ్? " శర్మ కోపంగా అన్నాడు.

"సరే లేరా... అంత ఫీలవ్వాల్సిన పనేం లేదులే! వాడూ మనకి ఏదొకరోజు దొరక్కపోతాడా... మనం గట్టిగా ఒక కిక్ ఇవ్వకపోతామా! అయినా తెలిసీ వాడినెందుకురా అడిగావ్? " ప్రకాశం అన్నాడు.

"మొన్ననేగదా నేనూ, కె.ఆర్. నీ దగ్గర తీసుకున్నాం. అందుకని బి.ఎన్.నీ, కె.ఎన్.నీ అడిగా, నెలాఖరు కదా వాళ్ళదగ్గిరా లేవు" నాగేంద్ర దిగులుగా మొహం పెట్టి అన్నాడు.

ప్రకాశం పర్సులోనుంచి నోట్లు తీసి నాగేంద్ర చేతిలో పెట్టాడు. నాగేంద్ర ఆనందంగా 'థేంక్స్' చెప్పాడు. "ఏమైనా నువ్వు నువ్వేరా! మా అందరికీ డబ్బు అటూ ఇటూగా అందుతుంది కానీ నీకు మాత్రం ఫస్టుకి నాలుగు రోజులముందే ఠంచన్‌గా మీ భూషయ్యగారు పంపించేస్తారు! చాలా కరెక్టయిన మనిషి! నువ్విలా మా అవసరాలకి ఆదుకోగలుగుతున్నావంటే ఆ క్రెడిట్ అంతే భూషయ్యగారికే చెందుతుంది".

నరహరి నాగేంద్ర మాటల్ని సపోర్టు చేస్తూ అన్నాడు "అంతేకాదురా... ఏ నెలలో అయినా ఎక్కువ కావలసి వస్తే, ఒక మాట రాసి పడేస్తే చాలు, లేదు... కాదు అనకుండా పంపించేస్తారు. మనకయితే ఎందుకు, ఏమిటి అంటూ సవాలక్ష కారణాలడిగ్గానీ పంపించరు. అవును ప్రకాశం... ఆ భూషయ్యగారిగ్గానీ కూతురుందా ఏం? ముందుచూపుతో నిన్ను మంచి చేసుకుంటున్నారేమోనని నాకనుమానం వస్తోంది"

ప్రకాశం నవ్వాడు "అలాంటిదేం లేదురా బాబూ! ఇప్పటివరకూ ఆయన మొహం కూడా చూడలేదు. వాళ్ళింటి సంగతులూ తెలియవు. ఆయన తాలూకు మనుషులు మా ఊళ్ళోని మా భూముల్ని కౌలుకి తీసుకున్నారు కాబట్టి ఆ కౌలు డబ్బు డైరెక్టుగా నాకు నెలనెలా పంపించే ఏర్పాటు నాన్నగారు చేశారు. తరవాత లెక్కచూసుకోవచ్చని, ఎక్కువ కావాలని రాసినా పంపిస్తారు. అలా కాకపోతే మళ్ళీసారి కౌలుకి వాళ్ళకివ్వరేమోననే భయం ఉంటుందిగా! మరి మా పొలాలన్నీ బంగారం లాంటివి"

"బంగారం లాంటి భూములున్నాయి కాబట్టే నీకిలా దర్జాగా జరుగుతోంది మరి! అయినా డబ్బు ఉండగానే సరిపోదురా, ఎంజాయ్ చేయటం కూడా తెలిసుండాలి అదీ అందరికీ చేతకాదులే? "

నరహరి మాటలకు ఒక క్షణం ప్రకాశం మొహం వేయివోల్టుల ప్రకాశవంతమైపోయింది.

* * *

రాత్రి పదకొండు గంటలవేళ...

ఫ్రెండ్స్‌తో కలిసి హాస్టల్ కారిడార్‌లో నడుస్తున్న ప్రకాశం, ప్రభాకరం రూములో లైటు ఇంకా వెలుగుతుండటం చూసి, ఏదో అయిడియా వచ్చిందన్నట్లుగా చిటికేసి లోగొంతుతో "ఒక్క నిముషం... చిన్న తమాషా చేద్దాం" అంటూ అక్కడ ఆగి తలుపు తట్టాడు. తలుపు తీసిన ప్రభాకరం చిరునవ్వుతో "ఏంట్రా... ఇలా వచ్చారూ...? " అన్నాడు.

"ఏం లేదురా... చిన్న సందేహం. ఇక్కడ హాస్టల్‌లో ప్రతిరోజూ పదకొండు గంటలు దాటేవరకూ చదవటం నీ అలవాటు కదా... ఇంటికెళ్ళినపుడు మాత్రం ఎగ్జామ్స్ ముందైనా సరే తొమ్మిది దాటాక నీ గదిలో ఎట్టి పరిస్థితులలోనూ లైటు వెలగదని రాంబాబు అంటున్నాడు. కారణం ఏమిట్రా...? " అమాయకంగా మొహం పెట్టి ప్రకాశం అడిగిన ప్రశ్నకి ప్రభాకరం రెండు క్షణాలు మౌనంగా ఉండిపోయాడు. అలా ప్రకాశం ఎందుకు అడిగాడో అర్థమైన వాళ్ళంతా లోపలలోపలే నవ్వుకోవడం మొదలుపెట్టారు.

ప్రభాకరం ప్రకాశం వేపు ఒక క్షణం నిశితంగా చూసి, చిరునవ్వుతో అన్నాడు - "ఎందుకంటే, ఇక్కడయితే కరెంటు బిల్లు మనది కాదు. ఇంటి దగ్గరయితే మనమే బిల్ కట్టుకోవాలి. మరి నేను పి.పి.ని గదా!" తమతోపాటూ ప్రభాకరం కూడా నవ్వుతుండేసరికి అందరికీ కొంచెం ఇబ్బందిగా అనిపించింది. ప్రభాకరం అందరివేపూ చూసి అన్నాడు "మీకో సంగతి చెప్పనా...! పొదుపుకీ, పిసినారితనానికీ తేడా ఉందిరా! ఒకే విధమైన ఖర్చు ఒకడు చేస్తే పొదుపు కిందకు వస్తుంది, మరొకడు చేస్తే పిసినారితనమనిపించుకోవచ్చు! అంటే వాళ్ళ పరిస్థితులను బట్టి ఉంటుంది ఏదైనా!"

ఇదంతా ప్రభాకరం ఎందుకు చెప్పాడు...! అతని పరిస్థితి ఎలాంటిదో తెలుసుకోకుండా తామంతా వేళాకోళం చేస్తున్నామనా...! అతని మాటలు అందరికీ అర్థమయీ, కానట్లుగా అనిపించాయి. ప్రకాశం, ప్రభాకరం భుజం మీద చెయ్యేసి "నీకు అవసరమైనప్పుడు సంశయించకుండా నన్ను అడగరా" అన్నాడు.

'థేంక్స్ రా! డబ్బు ఇస్తానని అన్నందుకు కాదుగానీ, ఎవరైనా నీకు నేనున్నానని చెప్పటం మనకి చాలా ఆనందాన్ని కలిగిస్తుంది." అన్నాడు ప్రభా

కరం. ఆ మాటలంటున్నప్పుడు అతని వదనంలో కనిపించిన వెలుగులో, పెద వులపై విరిసిన చిరునవ్వులో ఉన్న అర్థం, పరమార్థం ప్రకాశం తెలుసుకోలేక పోయాడు!

* * *

హాస్టల్ వెనుకనున్న గార్డెన్‌లో ఉన్న లాన్‌లో మిత్రబృందం సమావే శమయింది. "నాకీ మధ్యే తెలిసింది. ఎవరో అన్నారు. పి.పి. కూడా ఫస్టియ ర్‌లో యమదర్జాగా ఉండేవాడట. వాడి బట్టలేమిటీ... బూట్లేమిటీ... యమ స్టైల్ మెయి న్‌టెయిన్ చేసేవాడట! సెకండియర్ దగ్గర్నుండే ఇలా అవతారం మార్చేశాడట!" చక్రవర్తి అన్నాడు.

"నిజమా? " అన్నారందరూ ఆశ్చర్యంగా.

"అవును, నిజమేనట! ఫస్టియర్‌లో మనకి వాడితో అంత పరిచయం లేదు కాబట్టి మనకీ సంగతి తెలియలేదు" చక్రవర్తి అన్నాడు.

"ఇదేదో ఇంటరెస్టింగ్‌గా ఉందే! ఆ మార్పుకి కారణం ఏమిటో... ఆ కథ చెప్పమని వాడినే అడుగుదాం" అంటూ ప్రకాశం అటుగా వెళ్తున్న ఒక స్టూడెంట్‌ని పిలిచి ప్రభాకరం రూముకి వెళ్లి అతన్ని తాము రమ్మని పిలుస్తు న్నామనే విషయం చెప్పమన్నాడు.

"ఏంట్రా... పిలిచారు" అంటూ ప్రభాకరం వచ్చి వాళ్ల పక్కన కూర్చున్నాడు.

"ఈ వేళ నీ బర్త్‌డే అట కదా... నువ్వు మా అందరికీ విందు... కంగారుపడకోయ్... కథ చెప్పి వీనులవిందు చేయాలి" ప్రకాశం చిరునవ్వుతో అన్నాడు.

ప్రభాకరం నవ్వాడు - "నా దగ్గర కథలేముంటాయిరా! నెలకో అమ్మాయిని ప్రేమించే వాడి దగ్గర బోలెడు లవ్‌స్టోరీస్, ప్రతీ తగవుకీ ముందుండే వీడి దగ్గర రకరకాల ఫైటింగు కథలూ ఉంటాయి. వాళ్ళని చెప్ప మనండి" అక్కడున్న వాళ్ళలో ఇద్దరిని వేలితో చూపిస్తూ అన్నాడు.

"వీళ్ళ కథలు విని విని బోర్ కొట్టిందిలే! అందుకే వెరైటీకి ఒక రియల్‌స్టోరీ విందామని నిన్ను పిలిచాం. ఫస్టియర్‌లో నీ వ్యవహారం యమజో రుగా ఉండేదట! అలాంటి జల్సా కుర్రాడు ఆ తరవాత బుద్ధిమంతుడి టైపులోకి ఎందుకు మారిపోయాడూ...? ఆ కథ చెప్పాలి" ప్రకాశం అడిగాడు.

"ఓ.కే... మీరు కథ చెప్పమని అడుగుతున్నారు కాబట్టి చెబుతాను వినండి. ఫస్టియర్ ఆఖరులో ఒకసారి ఇంటికి రమ్మని నాన్నగారు కబురు చేశారు. వెళ్లాను. బంధువులతో ఒక వ్యవహారం తేల్చుకోవాల్సి ఉండి నన్ను పిలిపించారు. విషయం చెప్పి ఆ ఊరికి వెళ్లి రమ్మన్నారు. వెళ్తుంటే మధ్యలో వాహనానికి ట్రబుల్ వచ్చింది..."

"అంటే...కారా...బస్సా...సైకిలా... ఏమిటో చెప్పవేం? " ఎవరో అడి గారు.

"ఏదయితేనేం... ఏదో ఒకటి. కథకి అదంత ముఖ్యమైన విషయం కాదుగా! నాకసలే కథలు చెప్పటం రాదు. చెప్పమన్నారని ఏదో చెబుతున్నా.ప్రశ్నలూ... సందేహాలు వద్దు" అంటూ మళ్ళీ చెప్పటం మొదలు పెట్టాడు.

"రిపేరు పూర్తయి నా ప్రయాణం మళ్ళీ కొనసాగాలంటే ఆ ఊళ్ళోనే ఆ రాత్రికి ఉండిపోవాలి. ఆ పల్లెటూళ్ళో ఎక్కడుండాలో ఏమిటో అర్థం కాలేదు. ఇంతలో నా దగ్గరకు సుబ్బారాయుడుగారనే పెద్దమనిషి వచ్చి, సంగ తేమిటని అడిగి ఆ రాత్రికి వాళ్ళింట్లో ఉండొచ్చని చెప్పి ఆదరంగా వెంటబెట్టు కుని వెళ్ళారు.

వాళ్లింటికి వెళ్ళాక ఆయన గదిలోకి వెళ్ళి ఒక అతిథిని భోజనానికి తీసుకువచ్చిన విషయం నెమ్మదిగా చెప్పినట్టున్నారు. వరండాలో చీకటిలో నిల బడిన నన్ను గమనించకుండా ఆవిడ "పిల్ల రెండురోజుల్నుండీ పచ్చడీ, చారుతో తినలేక కూరచేయమని గోల పెడుతుంటే, చేయలేక దాన్ని బుజ్జగించి ఎలాగో తినిపిస్తున్నాను. మీరేమో ముందూ వెనకా ఆలోచించకుండా ఇంకో మనిషిని భోజనానికి పిలిచారా..? " అంటూ వెనక్కి తిరిగి నన్ను చూసి గతుక్కుమని పక్కగదిలోకి వెళ్ళిపోయారు.

వాళ్లిల్లు చూస్తే ఎవరైనా సంపన్నులనే అనుకుంటారు. అలాంటి వాళ్ళకి కూరా నారాకి కూడా కటకటలాడే పరిస్థితి ఏమిటో మరి! అర్థం కాలేదు. మొత్తానికి ఎలాగైతేనేం ఒక గంటలో వంట పూర్తిచేసి ఆవిడ మాకు వడ్డించారు. రాయుడు గారూ, వాళ్ళమ్మాయి రేఖా, నేనూ కలిసి భోజనం చేశాం. పచ్చడీ, చారు మాత్రమే కాకుండా రెండు కూరలూ, సేమ్యా పాయసం కూడా ఉన్నాయి. భోజనాలయ్యాక బయట వరండాలో నేను కూర్చున్నప్పుడు రేఖ వచ్చి ఆ మరునాడు కూడా నేను వాళ్లింట్లో ఉంటానా? అనడిగింది. నేను వెళ్లిపోతానని చెప్పగానే ఆ అమ్మాయి చాలా నిరాశగా చూసింది. నేను కారణం అడిగితే, ఆ అమ్మాయి 'మీరుంటే రేపు కూడా అమ్మ కూరలు, స్వీటు చేస్తుందిగా' అంది అమాయకంగా. ఆ అమ్మాయి చెప్పిన సమాధానానికి నా మనసు చెదిరిపోయింది.

సుబ్బారాయుడుగారూ, నేనూ బయట వేసిన మంచాలమీద పడు కున్నాం. ఆయన కాసేపు ఆ ఊరి కబుర్లు చెప్పారు. కొంచెం పరిచయం పెరిగి నట్లనిపించాక, వాళ్ళ కుటుంబపరిస్థితి గురించి అడిగాను. ఆయన సందేహి స్తోంటే, కొడుకులా భావించి చెప్పమని అర్థించాను. దాంతో ఆయన ఆత్మీయు డికి చెప్పుకున్నట్లుగా వాళ్ళ పరిస్థితి వివరించారు.

పంటలు సరిగా పండక అప్పులు పెరిగిపోయాయి. అప్పులు తీర్చ టంలో ఆస్తిపాస్తులన్నీ కరిగిపోయాయి. మిగిలిన కొద్దిపాటి భూమి మీద వచ్చే ఆదాయంతో భుక్తికి లోటు లేకుండానే జరిగిపోతోంది. కానీ ఇంతలో కొడుకుని దూరంగా పంపి చదివించాల్సిన అవసరంతో మళ్ళీ అప్పులు పెరుగుతున్నాయి. అలాగే అయితే కొడుకు చదువు పూర్తయ్యేసరికి నిలవ నీడ లేకుండా ఇల్లు కూడా అమ్మాల్సిన పరిస్థితి వస్తుంది. అందుకని ఈ మధ్యనే ఒక నియమం పెట్టుకున్నామని చెప్పారు.

వాళ్ళకి వచ్చే ఆదాయం నుంచి కొడుకు చదువు కోసం అవసరమై నంత వేరే ఉంచి, మిగిలిన దానితోనే గుట్టుగా సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. అలా అయితే, కొంతలో కొంత మెరుగుగా కొత్త అప్పులేవీ చేయాల్సి రాదు. ఆ రాత్రి అతిథి మర్యాద కోసం నియమాన్ని ఉల్లంఘించారని నాకు ఆయన చెప్ప కుండానే అర్థమైంది. కొడుకు చదువు కోసం ఆ కుటుంబం చేస్తున్న త్యాగానికి నేను నివ్వెరపోయాను.

ఆ మరునాడు నేను వెళ్ళిపోయేటప్పుడు సుబ్బారాయుడుగారికి నేను స్టూడెంట్‌నే అయినా కొందరు ధనవంతులు కలిసి స్థాపించిన సేవాసంస్థలో వాలంటీర్‌గా పనిచేస్తున్నాననీ, ఆ సంస్థ పేద విద్యార్థుల చదువుకీ, ఇళ్ళులేని వాళ్ళు ఇళ్ళు కట్టుకోవడానికీ ధనసహాయం అందిస్తుంది కాబట్టి వాళ్ళబ్బాయికీ ఆ సహాయం వచ్చేట్టుగా చూస్తానని చెప్పాను. దానికాయన ఒప్పుకోలేదు. ఇంకో మూడేళ్ళు ఎలాగో కష్టపడితే అబ్బాయి చదువు పూర్తయి అందివస్తాడు. ఇంకొకరి ముందు చేయిచాపటం ఎందుకూ అన్నారు. వాళ్ళబ్బాయి స్థిరపడ్డాక ఆ డబ్బుని ఆ సంస్థకి విరాళంగా నేనే వచ్చి తీసుకుంటాననీ, లేకపోతే మరో పేద విద్యార్థికి సహాయం చేయడం ద్వారానైనా ఆ రుణం తీర్చుకోవచ్చని నచ్చ చెప్పాక సరేనన్నారు.

మేం కోటీశ్వరులం కాకపోయినాగానీ నేను అడిగినంతా పంపించగ లిగే స్థితిగతులున్నాయి. అయినా మావాళ్ళ మీద భారం వేయకుండా, నేనే నా ఖర్చుల్నీ, దర్జానీ తగ్గించుకుంటే మంచిదనుకున్నా. అందుకే నా ఖర్చుల్ని వీలై

నంతవరకూ తగ్గించుకుని మద్రాస్‌లో చదువుతున్న రాయుడుగారి అబ్బాయికి పంపిస్తున్నాను.

అదిగో... అలా ఆ జల్సా అబ్బాయికి ఓ పల్లెటూరిలో... పేద రైతు కుటుంబం మధ్య ఓ రాత్రివేళ జ్ఞానోదయం అయి, 'ఇచ్చటలో ఉన్న హాయి వేరెచ్చటనూ లేద'న్న కవిగారి మాటల్లోని నిజాన్ని స్వానుభవంతో తెలుసుకొని ఆనందంగా ఉన్నాడు. కథ కంచికి.. మరి నే వెళ్ళనా రూముకి? " చిరునవ్వుతో ప్రభాకరం ముగించాడు.

"ఇలాంటి కథ చెప్పావ్...! మా చెవుల్లో పువ్వులేమైనా కనబడుతున్నాయా..." ఎవరో నటుడిని అనుకరిస్తూ నరహరి అడిగిన ప్రశ్నకి అంతా గొల్లున నవ్వారు. ప్రభాకరం కూడా నవ్వుతూ వెళ్లిపోయాడు.

* * *

ఆఖరి సంవత్సరం ఎగ్జామ్స్ పూర్తయ్యాయి. హాస్టల్‌లోని స్టూడెంట్స్ అందరూ సామాన్లు సర్దుకోవటం... ఫ్రెండ్స్ అడ్రసులూ, ఫోన్ నెంబర్లూ ఇచ్చిపుచ్చుకోవడంలో బిజీగా ఉన్నారు.

తన ఫ్రెండ్స్ అందరి అడ్రసులూ తీసుకున్న ప్రకాశం ప్రభాకరం అడ్రసు మాత్రం తీసుకోలేకపోయాడు. అతను దగ్గరలో ఎక్కడా కనిపించకపోయేసరికి, వాడికి శ్రద్ధపెట్టి ఉత్తరం రాయబోతానా ఏంటిలే అనుకుని ఊరుకున్నాడు. కానీ తొందరలోనే అతనికి ఉత్తరం రాయాల్సిన అవసరం వస్తుందని ఊహించలేకపోయాడు.

* * *

